అంబేశ్వరాయుర్వేదఫార్మసీ (రిజిస్టర్డ్)
సిద్ధేశ్వరసాయనం
రక్తవృద్ధిబలము చేకూర్చు దివ్యమూలికా ఫేరసాయనం
కాబాగుసకునేదెవైయింది
పరిణామశూలహర
పరిణామశూలలకు దివ్యౌషధము
250 సంవత్సరాల ఆయుర్వేదఔషధములు లభించును
హెడ్ ఆఫీసు మార్టేరు, ప.గో. జిల్లా

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 123

కవిరాజీయన్.యన్.సేన్ & కంపెనీ
కలకత్తాలో తయారు చేయబడిన ప్రసిద్ధమైన
కర్పూరరసాయన
కలరా, విళ్ళబంక నివారణమునకు ఉపయోగించి వేయుడు.
కవిరాజీయన్.యన్.సేన్ & కంపెనీ, కలకత్తా-1.
ఆక్సిటోడ్ ఫజర్జీన్
పి.బి.నెం.116, విజయవాడ-1

విజయవాడ, సోమవారం 2-8-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

అమెరికాదాడులు విరమిస్తే వియత్నాం పరిస్థితి బాగుపడవచ్చు

శాస్త్రి సూచన : ఇతరులుకూడా సరసంగా వ్యవహరించవచ్చునట

ఘనాదౌత్యంపిమ్మటే శాస్త్రి-టిటో యత్నం

బెల్‌గ్రేడ్, ఆగస్టు 1— వియత్నాం సంక్షోభం పరిష్కారానికి శ్రీ శాస్త్రి, శ్రీ టిటో తలపెట్టే ప్రయత్నమైనా, ఘనా వ్యక్తం చేస్తున్న దవుత్య యత్నాల ఫలితం లేదన పిమ్మటనే అనీ, ఒకవేళ అది విఫలమైన పక్షంలో మాత్రమే, ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌తో కలసి తాము కృషి చేయాలని వారుభయులు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

తమ యత్నం గురించి యితర విజంధ రాజ్యాలకు వారు తెలియజేస్తారు.

ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రూమా ప్రత్యేక దూత బోయే వెళ్లి వచ్చారు. ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ అభిప్రాయాలను ఆ విధంగా తెల్పుకొనే అవకాశం ఉన్నది. ఘనా అధ్యక్షుని దవుత్య యత్నాలను తాము పూర్తిగా బలపరచాలని, ప్రోత్సహించాలని శ్రీ శాస్త్రి, శ్రీ టిటోతో అంగీకరించినట్లు కూడా తెలుస్తున్నది.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, తన్మే ప్రధాని కోసిగిన్ వ్యయంగా లేఖలు పంపడానికి కూడా శ్రీ టిటో అంగీకరించినట్లు తెలుస్తున్నది.

శాస్త్రి ఆహ్వానానికి టిటో అంగీకారం

బెల్‌గ్రేడ్, ఆగస్టు, 1 : భారతదేశాన్ని సందర్శించమనేందని ప్రధాని శ్రీ శాస్త్రి ఆహ్వానించగా, యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, ప్రధాని స్టాంబోలిక్ అంగీకరించినట్లు నేడు జారీ అయిన సంయుక్త అధికార ప్రకటన పేర్కొన్నది.

యుగోస్లావియాలో పర్యటన ముగింపు: ఢిల్లీకి ప్రధాని శాస్త్రి ఆగమనం

న్యూఢిల్లీ, ఆగస్టు 1 :

ఉత్తర వియత్నాంపై విమాన దాడులను అమెరికా ఆపివేయటంవల్ల, ఆ ఘోరాటంలోని ఇతర పక్షాల వారు శాంతి యుతి పరిష్కారానికి సుముఖులు కావడం సంభవమని ప్రధాని శ్రీ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

వియత్నాం సంఘర్షణతో సంబంధాలు కల రాజ్యాలు సంప్రదింపులు జరపాలనీ ఆ చర్చలలో దక్షిణ వియత్నాం విమోచనోద్యమ సంఘటన (వీట్‌కాంగ్)కు ప్రాతినిధ్యం ఉండాలనీ భారత్, యుగోస్లావియాలు భావిస్తున్నట్లు శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

యుగోస్లావియాలో వాలుగు రోజులు పర్యటన జరిపి నేడు ఉదయం ఇక్కడకు తిరిగివచ్చిన వెంటనే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు : 1954 జెనీవా ఒప్పందానికి అనుగుణంగా మహాసభ ఏర్పాటు చేయడమే వియత్నాం సమస్యకు పరిష్కార మార్గం.

వియత్నాం సమస్య పరిష్కారానికి విజంధ రాజ్యాల కొత్త యత్నం గురించి యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటోతో చర్చించాం అని ప్రశ్నించగా, శ్రీ శాస్త్రి ఇలా సమాధానమిచ్చారు. : "విజంధ రాజ్యాల సమావేశం జరపాలనే ప్రతిపాదనేది లేదు. దవుత్యస్థాయిలో యత్నించడం వాంఛనీయమని మేము అభిప్రాయపడినాము."

ముమ్మంధుగా వియత్నాంలో పోరాటం నిలువరుదల జరగాలనీ, బాంబు దాడులు నిలిపివేతవల్ల అన్ని పక్షాలవారు శాంతికి సుముఖులు కాగలరని భావించడం జరిగింది.

అమెరికా విమానదాడులను ఆపివేస్తే అవతలి పక్షంవారు శాంతియత్నాలకు సుముఖం కాగలరన్న సూచనలేమైనా వ్యక్తపడినవా అని ప్రశ్నించగా, పోరాటం విరమణ సాధించడానికై, బాంబులను దాడుల నిలిపివేతను సూచించడం జరిగిందనీ, అందుకు అన్ని పక్షాలవారు తోడ్పడటం వాంఛనీయమనీ, శ్రీ శాస్త్రి అన్నారు.

బాంబుదాడుల నిలిపివేతవల్ల సానుకూల వాతావరణ ఏర్పడగలదని భారత్, యుగోస్లావియాలు ఇదివరలో సూచించాయి. అవతలి పక్షాలవారి వైఖరి ఎలా ఉంటుందో ఖచ్చితంగా మాకు తెలియదు. అన్ని దేశాలవారి అభిప్రాయాలను తెలుసుకోవడానికి యత్నించడం మంచిదేనని శ్రీ శాస్త్రి అన్నారు.

తాము ఉభయులు చర్చించిన ప్రతిపాదనలట్లు, పెకింగ్, హనోయ్‌ల వైఖరి తెలుసుకోవడానికి యత్నించవలసిందనీ ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు శ్రీ టిటో లేఖ వ్రాయమన్నారా అని ప్రశ్నించగా, "అట్టి వాక్తులు పొందబడితే వాటికి మీరు ఇష్టానుసారం అన్వయం చెప్పుకోవచ్చు"అని శ్రీ శాస్త్రి అన్నారు.

విదేశ పర్యటనమంచి తిరిగి వచ్చిన శ్రీ శాస్త్రికి స్వాగతమివ్వడానికై పలువురు ప్రముఖులు విమానాశ్రయానికి వచ్చారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్, దేశీయాంగమంత్రి శ్రీ నందా, తదితర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, తదితరులు విమానాశ్రయానికి వచ్చారు.

శ్రీమతి లలితాశాస్త్రి, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ శ్రీ శాస్త్రి వెంట వచ్చారు.

ఉభయదేశాల స్నేహాభివృద్ధికి పర్యటనవల్ల దోహదం

యుగోస్లావియాలో తన పర్యటన, ఆ దేశ నాయకులతో చర్చలవల్ల ఉభయ దేశాల స్నేహసంబంధాలు దృఢతరమైనట్లు శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

భారత, యుగోస్లావియాల మధ్య వాణిజ్యం పెంపొందగలదనీ, ఆసియా, ఆఫ్రికాలలో కొన్ని దేశాలలో భారత, యుగోస్లావియాలు సమిష్టిగా కొన్ని ప్రాజక్టులను చేపట్టే విషయం పరిశీలనలో ఉన్నదనీ శ్రీ శాస్త్రి వివరించారు.

"అత్యంత స్నేహపూర్వకమైన దేశాన్ని సందర్శించాను. భారత్‌పట్ల, భారతప్రజల పట్ల యుగోస్లావియాలో అపారమైన సుహృద్భావం ఉన్నది.

'ఉభయదేశాల సంబంధాలను గురించే కాక, వియత్నాం, ఐక్యరాజ్యసమితి, నిరాయుధీకరణ, శాంతి, పలన విదానంపట్ల వ్యతిరేకత మొదలుగాగల పెక్కు విషయాలపై యుగోస్లావ్ నాయకులతో చర్చించినట్లు" శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

భారత్, యుగోస్లావ్ దేశాల మధ్య వాణిజ్యం తగినంతగా అభివృద్ధి చెందింది. పూర్వంకంటే 40 రెట్లు అధికమైనది. వాణిజ్యాన్ని ఇతోధికం చేయటానికి అవకాశాలున్నాయని మేము భావించాము. భారత దేశంలో రెండు దబర్లకుపైగా ప్రాజక్టులలో యుగోస్లావియా పాల్గొన్నది.

లసియా, ఆఫ్రికాలలోని కొన్ని దేశాలలో కొన్ని కార్యక్రమాలను భారత్, యుగోస్లావియా, సమిష్టిగా చేపట్టాలని యుగోస్లావియా ప్రభుత్వం సూచించింది. వాటి వివరాలను చర్చించలేదు. కాని స్థూలంగా వాటి సూత్రాలను మేము చర్చించాము.వాటిని సమగ్రంగా పరిశీలించడం అవసరమని భావించడం జరిగింది.

భారతప్రధాని శ్రీ శాస్త్రి, శ్రీమతి లలితాశాస్త్రి జులై 28 న బెల్‌గ్రేడ్‌లో దిగగానే యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టోపిక్ బ్రాజ్ టిటో, శ్రీమతి టిటో ఘనస్వాగత మిచ్చారు. (యు. పి. పి.)

వియత్నాం శాంతి చర్చలలో

వీట్ కాంగ్‌తో సహా వివిధపక్షాలు పాల్గొనడం అవసరం

టిటో—శాస్త్రి సంయుక్త ప్రకటన

బెల్‌గ్రేడ్, ఆగస్టు 1 :

వియత్నాం సమస్య పరిష్కారానికై దక్షిణ వియత్నాం విమోచనోద్యమ సంఘటనతో సహా, ఆ వివాదంతో సంబంధం కల అన్ని పక్షాల వారి మహాసభ జరగాలని భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో విజ్ఞప్తి చేశారు. ఉత్తర వియత్నాంపై బాంబు దాడుల నిలిపివేత అట్టి సమావేశానికి మార్గాన్ని సుగమం చేయగలదని కూడా వారు సూచించారు.

యుగోస్లావియాలో ప్రధాని శ్రీ శాస్త్రి నాలుగురోజుల పర్యటన ముగింపు సందర్భంగా వెలువడిన సంయుక్త అధికార ప్రకటన పై విషయాన్ని సూచించింది. ఉభయ దేశాల నాయకుల సమావేశ పరంపర అనంతరం ఈ ప్రకటనను నేడు జారీ చేశారు.

వియత్నాంసమస్య శాంతియుత పరిష్కారానికై తదితర వివిధరజ్యాలలో కలసి కృషి చేయడానికి శ్రీ శాస్త్రి, టిటో అంగీకరించినట్లు కూడా సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది.

జెనీవాలో నిరాయుధీకరణసభ పునఃప్రారంభం పట్ల హర్షాన్ని ప్రకటిస్తూ, జెనీవా ఒప్పందాలకు అనుగుణంగా, వీట్‌కాంగ్‌తోసహా, వియత్నాం సంఘర్షణతో సంబంధంకల అన్ని పక్షాలవారి మహాసభ ఏర్పాటుచేయాలని వారుభయులు విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది :—

దక్షిణ వియత్నాం విమోచనోద్యమ సంఘటన (వీట్‌కాంగ్ దళాల రాజకీయ పక్షం) తో సహా ఆ వివాదంతో సంబంధం కల అన్ని పక్షాల వారు పాల్గొనే మహాసభ జరగడం అత్యంత ప్రధానం.

వియత్నాం సంఘర్షణ మరింత విషమించకుండా నివారించడానికి ఆ సమస్యపై 1954 లో కుదుర్చుకొన్న జెనీవా ఒప్పందాను పాటించడమే ఏకైక మార్గం.

వియత్నాం ఉభయ ప్రాంతాలలోకి విదేశీ సేనల ప్రవేశాన్ని, యుద్ధ సామగ్రుల రవాణాను, విదేశీ సైనిక స్థావరాల ఏర్పాటును 1954 జెనీవా ఒప్పందం నిషేధించింది. స్వేచ్ఛాయులమైన ఎన్నికలకు ఆ ఒప్పందం పాటి ఇచ్చింది.

వియత్నాం సంఘర్షణను శాంతియుత పరిష్కారాన్వేషణను తోడ్పడటానికి, వియత్నాం ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలనే తమ ఆకాంక్షలను సాధించుకోవటానికి తమకు సాధ్యమైనంతమేరకు పూర్తిగా సహాయం చేయాలని భారత్, యుగోస్లావియాలు దృఢంగా సంకల్పించాయి.

కైరోలో జరిగిన విజంధ రాజ్యాల మహాసభ రూపొందించిన సూత్రాలను, ప్రత్యేకించి వలసపాలనలో ఉన్న ప్రజల విషయంలో ప్రకటించిన విధానాలను భారత్, యుగోస్లావియాలు సమర్థిస్తున్నాయి.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్షణా విధానాన్ని ఈ సంయుక్త ప్రకటన ఖండించింది.

వీలైనంత త్వరలో ఐక్యరాజ్యసమితి యధావిధిగా కార్యకలాపాలను నిర్వహించేలా

(మిగతా 3 వ పేజీలో)

డానాంగ్‌వద్ద ప్రధాన రహదారి విధ్వంసం

వియత్‌కాంగ్ చర్య

డానాంగ్, ఆగస్టు 1 : ఉత్తరకొస్తాలోని పట్టణాలలో డానాంగ్ నగరాన్ని కలుపుతున్న రోడ్డును, రైలుమార్గాన్ని వియత్‌కాంగ్ గెరిల్లాలు నేడు ఛేదించివేశాయి. ఈ పట్టణాలకు, డానాంగ్‌కు కలుపుతూ ప్రస్తుతం వున్న రోడ్లలో ఇదే ఆఖరిది. ఈ రోడ్డును 9,000 అమెరికా సేవలు వంటక్షిస్తున్నాయి.

గెరిల్లాలు ఈ రోడ్డును ధ్వంసం చేస్తుండగా ప్రభుత్వ సైన్యాలపై భారీకాల్పులు జరిగాయి. అయితే ప్రభుత్వపక్షాన నష్టం చాలా తక్కువగా వున్నట్లు తెలుస్తోంది.

24 గంటలకుముందు గెరిల్లాలు కువేలా వలెనను (డానాంగ్‌కు దక్షిణంగా 12 మైళ్ళదూరంలో) రెండుచోట్ల పేల్చివేశారు.

ప్రస్తుతం డానాంగ్‌కు వెళ్లేందుకు రహదారి అంటూ ఏమీలేకుండా పోయింది.

డానాంగ్‌కు, అమెరికా నౌకాదళ సైన్యాల చౌకీలకు మధ్యగల రాకపోకల సౌకర్యాలను కూడా గెరిల్లాలు ధ్వంసం చేశారు.

పట్టణాలలో శాసన బద్ధమైన రేషనింగ్

ఉన్నతాధికార సంఘం సిఫార్సు : ప్రస్తుత ఆహార మండలాలను కొనసాగించాలని గూడ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 :

ఒక్కొక్క వ్యక్తికి రోజుకు 12 ఔన్సులు బియ్యం గోధుమలు యిచ్చే విధంగా ఒక లక్షపైగా జనాభాగల పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగు అమలుచేయాలని ఆహార విధానాన్ని రూపొందించే వున్నతాధికార సంఘం సిఫార్సు చేసింది.

రేషనింగ్ అమలు చేయటంలో మొదటి మెట్టుగా 3 లక్షల పైగా జనాభాగల నగరాలలో యిది అమలు చేయాలని గూడ యీ సంఘం సిఫార్సు చేసింది. ఈ సంఘ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ యీ సంఘం చేసిన సిఫార్సులు ఈ నెల 6 వ తేదీన జరిగే ముఖ్యమంత్రుల సమావేశానికి నివేదించబడుతాయని, అటు తరువాత వీటిని కేంద్ర మంత్రివర్గం ఆమోదిస్తే జాతీయ ఆహార విధానంలో యిది ఒక భాగంగా కాగలదనీ అన్నారు.

వాస్తవ ప్రణాళికాంతంపరను ఆహారపు కొరత వుండకుండనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఉన్నతాధికార సంఘం యీ నిర్ణయాలు చేసింది. ఈ సమావేశంలో ప్రధాని శ్రీ శాస్త్రి గూడ ప్రసంగించారు.

ఒక్కొక్క రాష్ట్రం ఒక్కొక్క మండలంగా వున్న ప్రస్తుతపు పద్ధతే ప్రస్తుతానికి కొనసాగాలని గూడ యీ సంఘం తన అభిప్రాయం స్పష్టపరచింది. వ్యవసాయ ధరల సంస్థల సహాయంతో ప్రణాళికా సంఘం రాష్ట్రాలలో లోటు మిగులు నిష్పత్తిని నిర్ణయించాలని గూడ యీ ఉన్నతాధికార సంఘం నిర్ణయించింది. ఈ సందర్భంలో ఏ రాష్ట్రమైనా నిర్ణీత నేరణను పూడుకొంటే లభ్యతలకు వుండదు.

అత్యధిక ధరలను నిర్ణయించవలసిన అవసరం లేదని వ్యవసాయ ధరల సంఘపు అభిప్రాయాన్ని వీరు వ్యతిరేకించారు.

ఈ సంఘం చేసిన నిర్ణయాలను గురించి శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా విలేకరులకు తెలియజేశారు. పెద్ద పట్టణాలలోనే గాక విరివిగా పారిశ్రామిక కార్మికులు గల ప్రాంతాలలో గూడ, రేషనింగు అమలు చేయాలని ఉన్నతాధికార సంఘం సిఫార్సు చేసింది. 5 వేలమందికి ఒక లక్ష జనాభా వరకు గల ప్రాంతాలలో బేషరతు రేషనింగు ప్రవేశ పెట్టబడుతుంది. ఇట్టి చోట్ల రోజుకు ఒక వ్యక్తికి ఆరు అవున్సుల బియ్యం సరఫరా చేయబడుతుంది.

బియ్యం ఎక్కువగా తినే ప్రాంతాలలో యిచ్చే రేషనింగులో 8 అవున్సులు బియ్యం యివ్వాలని యీ సంఘం సిఫార్సు చేసినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

పట్టణాలలో రేషనింగు ప్రవేశపెట్టే లేదీ విషయంలో పంటలు నిండే బురువులను దృష్టిలో పెట్టుకోవాలని ఆయన అన్నారు.

రేషనింగును ప్రవేశపెట్టడానికి అయ్యే ఖర్చు కేంద్రమే భరించాలని యీ సంఘంలో గల రాష్ట్రప్రతినిధులు ఏకగ్రీవంగా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

గత నెల బెంగుళూరులో జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం యీ ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంవత్సరానికైనా ఒక తీర్పుకాక ఆహారవిధానాన్ని యీ సంఘం రూపొందించవలసి ఉన్నది.

నాల్గవ ప్రణాళికలో వైద్యానికి 15 కోట్లు

మందులకు అధికభాగం ఖర్చు చేయనున్నట్లు శివరామప్రసాద్ వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1:

ఆంధ్రరాష్ట్రంలో వైద్య సౌకర్యాలకు నాల్గవప్రణాళికాకాలంలో 15.6 కోట్ల రూపాయలు కేటాయించబడిందని రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ వెల్లడించారు.

మూడవ ప్రణాళికలో రాష్ట్రంలో వైద్యసౌకర్యాలకు 6.2 కోట్ల రూపాయలు కేటాయించారు.

భారత వైద్యమండలి నియమాలలో జరిగిన లభిం భారత మందుల వ్యాపారుల సంఘం 5 వ వార్షిక సమావేశానికి ఆరోగ్యమంత్రి ప్రారంభోపన్యాసం చేస్తూ, నాల్గవ ప్రణాళికలో కేటాయింపులు యీ మొత్తంలో అధిక

(మిగతా 3 వ పేజీలో)

స్వర్ణకారులకు 2 ఏండ్లు వృత్తి, ఆస్తిపన్నులు రద్దు

పురపాలక సంఘాలకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు

విజయవాడ, ఆగస్టు 1 :

బంగారంతో ఆభరణాలు తయారీ చేయడమే జీవనోపాధిగా గల స్వర్ణకారులకు 1964-65, 1965-66 సంవత్సరాలకు ఆస్తి, వృత్తి పన్నులు రద్దు చేయవలసిందిగా పురపాలక సంఘాలకు సలహా ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

విజయవాడ, మరికొన్ని చోట్లగల స్వర్ణకార సంఘాలుచేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం గత జులై 7వ తేదీ ఈ మేరకు ఉత్తర్వు జారీ చేసింది. స్వర్ణనియంత్రణ ఉత్తర్వుల ప్రకటన మూలంగా స్వర్ణకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా, నిర్వాసితులైన స్వర్ణకారులకు కనీసం 1—4—1965 నుంచి అయిదేళ్ల పాటు పన్నుల చెల్లింపు మినహాయించవలసిందిగా ఈ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశాయి.

ప్రభుత్వం పురపాలకశాఖ డైరెక్టర్‌తో సంప్రతించి స్వర్ణకారుల విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించింది. స్వర్ణనియంత్రణ ఉత్తర్వు మూలంగా వర్క్‌షాపులను మూసివేసుకోవలసివచ్చిన స్వర్ణకారులు పురపాలక సంఘాల ఆస్తి, వృత్తిపన్నుల మినహాయింపుకు అర్హులని భావించింది. 1965వ సంవత్సర ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టంలో పురపాలక సంఘాలు ఈ మేరకు మినహాయింపు ఇచ్చే వీలు లేనందున,1964—65,1965—66 సంవత్సరాలకు పైన పేర్కొన్న స్వర్ణకారులకు ఆస్తి, వృత్తిపన్నులు రద్దు చేయవలసినదిగా పురపాలక సంఘాలకు ప్రభుత్వం సలహా ఇచ్చింది. పురపాలక సంఘం కార్యదర్శి ఆయా వ్యక్తుల ఆర్థిక పరిస్థితిని బట్టి మినహాయింపు పొందడానికి అర్హుడైతే పన్నులు రద్దుచేయవచ్చును. లోగడ బకాయాలు చెల్లించినవారు ఈ సౌకర్యానికి అర్హులుకారు.

ఏ స్వర్ణకారునికైనా ప్రస్తుత సంవత్సరంలో అలువంటి పన్నులు విధించి, అవి ఇంతవరకు చెల్లించబడనట్లయితే ఆ పన్నుల మదింపును రద్దుచేసినట్లుగా పరిగణించవచ్చును. ఆ పన్నులు చెల్లించని ఏ స్వర్ణకారుని మీదైనా దావాలు వేసినట్లయితే వాటిని ఉపసంహరించుకొనవచ్చును. దావాలలో చరస్థిజప్తు చేసినట్లయితే, దానిని యజమానుంచి తగు రసీదుపొంది వాపసు చేయాలి.

ఇలాంటి సౌకర్యాలు కలిగించినందుకు పురపాలక సంస్థలు ప్రభుత్వమునుంచి పరిహారం కోరడం భావ్యంకాదని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తపరిచింది. ఆదాయం నష్టపడినందుకు ఎట్టి గ్రాంటు మంజూరు చేయబోమని పురపాలక సంఘాలకు ప్రభుత్వం స్పష్టం చేసింది.

ప్రభుత్వ ఉత్తర్వులో సూచించిన ప్రకారం పన్నుల సేకరణ పొందవలసినదని విజయవాడ శ్రీ కామాక్షి స్వర్ణకార సమ్మేళన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ దేవు విశ్వనాథాచారి, శ్రీ మందూరి పల్లికార్జునరావుగారలు స్వర్ణకారులకు విజ్ఞప్తిచేశారు.

—:o:—

భూటాన్ రాజు జిగ్మీదోర్జీపై కాల్పులు

గాంగ్‌టక్, ఆగస్టు 1 :

భూటాన్ రాజు జిగ్మీదోర్జీ వాంగ్‌చుక్‌పై పాగో సమీపాన గల కీమా సంఘారామంవద్ద నిన్న రాత్రి 9 గంటలకు హత్యా ప్రయత్నం జరిగింది.

రాజు క్షేమంగానే వున్నారని నేటి సాయంత్రం కలకత్తాలోని భూటాన్ వాణిజ్య కమీషనర్ ద్వారా భూటాన్ ప్రచారశాఖ జారీచేసిన ప్రకటన తెలుపుతోంది.

శ్రీ దోర్జీ వయస్సు 35 సిల్లు. దుండగులు ఆయనపై ఒక చేతిబాంబు విసిరారని, కొన్ని గుండ్లు పేల్చి పారిపోయారని, ఈ ప్రకటన వివరించింది. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

గత తొమ్మిది మాసాలలోనూ భూటాన్ రాజు ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టారు. తన సోదరుడైన శ్రీ నాంగ్యాల్ వాంగ్‌చుక్‌ను అతిముఖ్యమైన పదవులలో నియమించడం కూడా జరిగింది.

రాజుపై జరిగిన ఈ హత్యాప్రయత్నం వెనుక కేవలం వ్యక్తిగతమైన కారణం వున్నట్లుగా తెలుస్తోంది. రాజుకుటుంబాన్ని పడగొట్టాలనికాని, ఒక విప్లవం తీసుకు రావాలనికాని ఈ ప్రయత్నం వెనుక వున్నట్లు కనుపడటంలేదని భూటాన్ ప్రభుత్వ సన్నిహిత వర్గాలు చెప్పుతున్నాయి.

రాష్ట్రపతి సందేశం

భూటాన్‌రాజుపై హత్యాప్రయత్నం జరిగిందన్నవార్త తనకు విభ్రాంతి కల్గించిందని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ భూటాన్ రాజుకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

"మీమీద హత్యాప్రయత్నం జరిగిందని నిని నేను విభ్రాంతుడనైయ్యాను. మీరు నిరపాయంగా వున్నారనినిని చాలా సంతోషం కలిగింది" అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. రాజుకు పంపిన సందేశంలో రాష్ట్రపతి తన లభిషందన సందేశాలు పంపారు.

'కార్గిల్‌లో భారత విజయాలు పాక్‌కు గుణపాఠం నేర్పాయి'

—రక్షణమంత్రి శ్రీ చవాన్ ఉద్ఘాటన

కార్గిల్ ఆగస్టు 1 :

కార్గిల్ పరిసరాలలో ఇటీవల భారత్ సైన్యం సాధించిన విజయాలవల్ల భారత్ శక్తి సామర్థ్యాలను గురించి తక్కువ అంచనా వేసే వీలు లేకుండా పాకిస్తాన్ గుణపాఠం నేర్చుకుందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ చెప్పారు.

కార్గిల్ విజయాలతో పాల్గొన్న సైనికాధికారులకు, జవాన్లకు లభించిందించడానికి ఆయన శ్రీనగర్‌నుంచి 204 కిలోమీటర్ల దూరంలోవున్న కార్గిల్‌కు వచ్చారు.

పాకిస్తానీ సైన్యంపై భారత సైన్యం విజయం సాధించినందుకు దేశం యావత్తు ఎంతో సంతోషిస్తోందని శ్రీ చవాన్ సైనికులతో మాట్లాడుతూ చెప్పారు. భారత సైన్యం సాధించిన ఈ ఘన విజయంవల్ల దేశ ప్రజలకు సైనికులపై విశ్వాసం పునరుద్ధరించబడింది.

భారతీయ సైనికాధికారులు, జవాన్ల శౌర్య పరాక్రమాలూ తమ వీరులు చదివివిన్నటికి, ప్రభుత్వం, ప్రజలకుపుట వారిని స్వయంగా అభినందించడానికి తాను వచ్చానని ఆయన వారితోచెప్పారు. 1962లో చైనా భారత సరిహద్దులపై దురాక్రమణ జరిపినప్పటికంటే ఆ దేశానికి సన్నిహితమవుతున్న పాకిస్తాన్ కార్గిల్ మాసాం ప్రాంత కచ్ ప్రాంతం పై దురాక్రమణ జరిపింది. అక్కడ నుంచి వెనుకకుపోన్న సైనిక సామగ్రిని భారత సైన్యాలు శౌర్యపరాక్రమాలను ప్రదర్శించాయి. అయినప్పటికీ పాక్ కొన్ని విజయాలను సాధించింది. అయితే అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సైనికాధికారి అయివుండడంవల్ల భారత దేశంతో సంపూర్ణయుద్ధం జరిగితే ఎట్టి పరిణామాలు వూర్తి లెయనుదని కాల్పుల విరమణకు సంభాషణలు జరుపడానికి అంగీకరించారు. కిదీరో పాక్ జరిపినదురాక్రమణ లోనికంటుకొనిపోయిందని చూపివున్నట్లయితే ఈ రెండు దేశాలమధ్య సంపూర్ణ యుద్ధం సంభవించి వుండేది.

కార్గిల్ చర్యలు భారత సైన్యంయొక్క సామర్థ్యాన్ని చాటి చెప్పాయి. దీనివల్ల తాను జరిపిన దురాక్రమణను పూర్తిగా భగ్నచేయడానికై సంభాషణలను జరిపేందుకు పాకిస్తాన్ తొందరపడింది. ప్రస్తుతం పాక్ సైన్యాలన్నీ భారత భూభాగాన్ని వదలి వెళ్లాయి.

జవాన్లతో మాట్లాడే ముందుగా శ్రీ చవాన్‌కు భారత సేనలు పాకిస్తాన్ సైన్యాలనుంచి వశపరచుకొన్న సైనిక సామగ్రిని చూపించడం జరిగింది. ఈ సామగ్రిలో తుపాకులు, తుపాకులు, తేలికరకం మిషనుగన్‌కులు , చేతి బాంబులు, రాకెట్లు వున్నాయి. ఆ సామగ్రిలో ఒక టెలిస్కోపు కూడా వుంది.

పాక్ తాకీలుపైన దండిని నిర్వహించిన సైనికాధికారి, శత్రువులు చాలా అపార పదార్థాలను వదలివేయారని తెలియజేశారు. అపార సామగ్రిలో గోధుమ పిండి, చక్కెర పాలడబ్బాలు, పంటచేలకు వున్నాయి.

ఈ చర్యలలో ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు కెప్టెన్ రణవీర్‌సింగ్, సిపాయి బుక్ సింగ్‌కు వీరచక్రపతకంను బహూకరించారు. వీరిని రక్షణమంత్రి కలుసుకొన్నారు.

మరిం పరిశీలకులను కూడా శ్రీ చవాన్ కలుసుకున్నారు.నిజాతి దళాల అధిపతి జనరల్ జె. ఎన్. చౌదరి కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

సెట్టి బరిణ (44 ఎం.) [illegible] 30—35 బాలెన్సుతో నెలకు 500 వందలు ఆదాయము. [illegible] క్రింది అడ్రసుకు జవాబు వ్రాయబడును. పోస్టు బాక్సు నెం. 2675 C/O ఆంధ్ర పత్రిక, నెం. 7 ఎంబసెట్టిపేట బంగ్లాలు—1

హెచ్చరిక

ఇందుమూలముగా మా భాగస్తులందరికి తెలియజేయునదేమనగా మా కంపెనీ యొక్క నెం. 24 రు బిడీలు పుస్తకములు సరిపోలుచున్నవి. సదరు పుస్తకములో లేనివన్నీ నకిలీగా [illegible] నెం. 2376 నుండి నెం. 2400 వరకు గల బిడీలు చెల్లనివని ఇందుమూలముగా తెలియజేయుచున్నది.

చిన్ని చెంచయ్య సెట్టి & సన్స్, న్యూ అకవుంటు, స్టాన్‌హోప్ పేట, తే. 27—7—65 నెల్లూరు—2.

ఉద్యోగులు కావలెను

S.S.L.C., H.S.C., రోపు, సైన్సు డిగ్రీవరకు 18—35 వయస్సు వారు, రు 100/— రు. 120/—సైన్సు గ్రేడ్, చిత్రాల్, కుడ, ప్రింట్‌టూల్, అనంతపూర్, గుంటకల్, ఆదోని, కర్నూల్‌లకు కావాలి. దరఖాస్తులో అడ్రస్ వ్రాసిన పోస్టు కవర్ చేర్చి "వాణిజ్య సిబ్బ" గుంటూరు—1 కు 9—8—65 లోగా పంపాలి. పిలువబడేవారికి టార్జీ లివ్వబడును.

తిరుపతి మునిసిపాలిటీ, తిరుపతి

ఇండరు నోటీసు

ఈ క్రింద కనుపరచిన కొలతలతో కూడిన సిమెంటు కాంక్రీటు కుప్పతొట్లు (Dust Bins) 50 తొట్లు పరఫరాచేయుటకు సీలు వేయబడిన టెండర్లు 13.8.65 తేది సాయంత్రము 4 గం. లోగా మునిసిపల్‌చేర్మెన్ వారికి ఇచ్చుకొనవచ్చును. సదరు టెండరు ధరావతు రు. 100/—మునిసిపల్ ఖజానాలో చెల్లించి సదరు టెండరు టెండరుతోటి జత పరచవలెను.

పి యస్ గురువారెడ్డి, చేర్మెన్.

తొట్టి వివరములు :
30" internal diameter
2" Thick 36" Height
as per standard specification

వేలం ప్రకటన

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

A2 OS NO 391-64 E P 1.7-65

వాది : పువ్వుల పాపయ్య, ముప్పా వారి [illegible] పేరం, విజయవాడ—1.

మరియు

ప్రతివాది : తుమలపెట్టి వెంకటరెడ్డి, [illegible] చేయుచు దాఖలా స్థిరాస్తిని [illegible] కోర్టువారిచే ది. 10—8—65 [illegible] 11 గంటలకుండి బహిరంగంగా వేలం చేయబడును. గావ కావలసినవారు పాట పాడుకోవచ్చును.

వేలం ఆస్తి వివరం :

కృష్ణా డి. నందిగామ సబ్ రి. యిలాకా మోగులూరు పంచాయితీ పరిధిలో వరిన మోగులూరు గ్రామంలోని ప్రతివాది (తుమలపెట్టి వెంకటరెడ్డి) తాలూకు యీ దిగ్రీ బాకీక్రింద జప్తు అయినటువంటి వేలం కావలసిన స్థిరాస్తి నిషేధస్థలం వివరం: 1వ అయిటం నిషేధస్థలం. పెంకుటిల్లు, బ్యారన్‌లు హద్దులు. తూర్పు పంమోతు వెంకట్రామయ్యగారి తాలూకు యింటిగోడ హద్దు. దక్షిణం బజారు. పడమర పంచాయితీబోర్డు తాలూకు స్థలం. ఉత్తరం కూను గోపయ్యతాలూకు యిల్లు స్థలం. యీ హద్దుల మధ్య యు 0—23 సెంట్ల స్థలమున్న యిందులో పడమర వైపున బెంగుళూరు పెంకుతో కప్పబడిన 12½ పెంకుటిభవనాన్ని యిందుకు సంబంధించిన తట్టులు, దర్వాజాలు యావత్తు కట్టడములు, తూర్పువైపునయున్న డైరెక్టర్ ఆఫ్ కంట్రోలు కమాటీసు వారియొక్క నెం. 101, 102, 108 రుల్లగల ఖీనాలేకుతో కప్పబడియున్న మూడు బ్యారన్‌లలో పెనుమత్స రామయ్యగారి తాలూకు దక్షిణపువైపున యున్న నెం. 101 రు బ్యారన్ కట్టడము మాత్రంలోగాక ఉత్తరపువైపునయున్న ప్రతివాదితాలూకు 102, 108 నెంబర్లుగలబ్యారన్‌లున్న అందుకు సంబంధించిన పాయ్యలు గొట్టములు యావత్తు సామానున్ను తట్టులు వగయిరా కట్టలతోసహా సర్కారు పాట రు. 7000/— లు.

ఓటూ గ్రామంలోని 2 వ అయిటం నిషేధస్థలం పెంకుటిల్లు, బ్యారన్‌లుకు హద్దులు:— తూర్పు బజారు. దక్షిణం బజారు. పడమర బోడెళ్ల పానుమయ్యగారి తాలూకు స్థలమున్ను, ఉత్తరం పెనుమచ్చు కాళిదాసుగారి తాలూకు స్థలం, యిల్లు. యీ హద్దులమధ్య సుమారు యు 0—10 సెంట్లు నిషేధస్థలమున్ను, యిందులో పడమర వైపునయున్న పెంకుటి భవంతిన్ని అందుకు సంబంధించిన తలుపులు, దర్వాజాలు యావత్తు కట్టడమున్ను, తూర్పువైపున డైరెక్టర్ ఆఫ్ కంట్రోలు కమాటీసు వారియొక్క నెం. 46, 47 నంబర్లుగల ఖీనాలేకుతో కప్పబడియున్న రెండు బ్యారన్‌లలో పలమోతు వెంకట్రామయ్యతాలూకు దక్షిణ వైపునయున్న నెం 47 రు బ్యారన్ కట్టడాలు మాత్రంగాక ఉత్తరంవైపునయున్న ప్రతివాది తాలూకు నెం 46 రు బ్యారన్‌యున్ను అందుకు సంబంధించిన పాయ్య, గొట్టములు యావత్తు సామానులోసహా సర్కారు పాట రు. 4000—00.

సదరు ఆస్తులనిజాద నిషేధమైన అన్యక్రాంతములు లేవు.

భీమన రామగోపాలం,
వాదితరఫు జడ్జి.
విజయవాడ, 22—7—65.

3 లక్షల జనాభాగల పట్టణాల్లో రేషనింగ్

ఆహార విధానాన్ని రూపొందించే ఉన్నతాధికార సంఘం సమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 1:

మూడు లక్షలకు పైగా జనాభా గల పట్టణాలలో పట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని ఆహార విధానాన్ని రూపొందించే ఉన్నతాధికార సంఘం అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

నిన్న జరిగిన ఈసంఘం సమావేశానికి కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సంఘం డిపోకు రెండువేల గంటల వంటున రెండుమార్లు నిన్న సమావేశమైంది. నేడు ఈ సంఘం తమ నిర్ణయాలను ఖరారు చేస్తుంది. వీరు రూపొందించే ఆహార విధానాన్ని నాలుగవ ప్రణాళికా కాలంలోను—ముఖ్యంగా వచ్చే సంవత్సరం—అమలుచేస్తారు.

యుగోస్లావియా పర్యటనవుంచి నేడు తిరిగివచ్చిన ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ వేళ ఈ సంఘం నిర్ణయాలు తీసుకొనడానికి ముందు ఈ సంఘ సమావేశములో మాట్లాడతారు.

అక్టుబర్ ఆరవ తేదీన జరిగే ముఖ్యమంత్రుల సమావేశ ఆమోదానికి ఈ సంఘ నిర్ణయాలను నివేదిస్తారు.

ఆహారధాన్యాల గుత్త సేకరణ, బియ్యం మండలాలు— ఈ రెండు ప్రధాన విషయాలపైనా నేటి సమావేశములో విశదాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మండలాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిలో ఎచ్చే ఏదు మార్పు ఏమీ ఉండదని ఈ సమావేశ వర్గాలవారు భావిస్తున్నారు. ఛ్యుడు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రమే ఒక మండలంగా ఉంది.

బెంగుళూరులో జులై 22న జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటుచేశారు.

నేటి సమావేశానికి దేశీయాంగమంత్రి శ్రీ జి.ఎల్. నందా, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి, ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి తరపు ఆ రాష్ట్ర ఆహార మంత్రి, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా, ప్రణాళికా సంఘ సభ్యుడు డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల ఆహార శాఖామంత్రులు, కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్, వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎల్. దంతవాలా, కేంద్ర ఆహారసంస్థ అధ్యక్షుడు శ్రీ టి.ఎ. పాయ్ హాజరయ్యారు.

మద్రాసు ముఖ్యమంత్రి నేటి సమావేశానికి హాజరు అవుతారు.

ఆహారధాన్యాల గుత్త సేకరణను మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సమర్థించినట్లు తెలుస్తోంది. కేంద్రంతోపాటు పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ఈవిషయంలోవిభిన్నవైఖరిని అవలంబించాయి. బెంగుళూరులో అవలంబించిన వైఖరిని పశ్చిమబెంగాల్ నిన్నటి సమావేశంలో విడనాడింది. ప్రస్తుత ఆహార మండలాలను రద్దుచేయరాదని, మిగులు రాష్ట్రాలు కోరినట్లు తెలుస్తోంది. ఈ రద్దువల్ల తమకు కొత్త సమస్యలు ఉత్పన్నం కాగలవని వారు వాదించారు. బియ్యం రవాణాపై మండలాల నిర్బంధాలను తొలగించాలని, గాని లేదా స్వయంపోషకంగా ఉండే పెద్ద మండలాను ఏర్పాటుచేయాలనిగాని తరుగు రాష్ట్రాలు కోరాయి.

ఆహార విధానంపై చర్చను శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభిస్తూ, ఈ విధానాన్ని రూపొందించేముందు తమ ప్రాథమిక లక్ష్యం ఏదో నిశ్చయించుకోవాలన్నారు. ఈ లక్ష్యాన్ని దశలలో సాధించగలిగినప్పటికీ, తమతుట్ట తుది లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని, దాని ఆధారంగా 1965—66 సంవత్సరానికి ఆహార విధానాన్ని పరిశీలించాలని, అప్పుడు 65—66 లో తీసుకునే చర్యలకు అర్థం ఉంటుందనీ, క్రమంగా తుది లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం కలుగుతుందనీ అన్నారు.

కనీసం నాలుగవ ప్రణాళిక పూర్తయే సరికైనా ఆహారధాన్యాలలోటు ఉంటుందన్న ప్రాతిపదికపై వివిధ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలకు పరిశీలించాలన్నారు.

ఈ సంఘం రూపొందించవలసిన ప్రాథమిక లక్ష్యంపై బెంగుళూరులో ముఖ్యమంత్రులు అంగీకరించిన విషయాన్ని ప్రస్తావించి, అధికోత్పత్తికి రైతులకు ప్రోత్సాహం ఇచ్చే రీతిని సమంజసమైన ధరలను నిర్ణయించడం, నిత్య వాడకం వస్తువుల ధరలు మితిమీరి పెరిగిపోకుండా చేయడం, వివిధ రాష్ట్రాలమధ్య ధరలలో గల తేడాను తగ్గించడం ఈ సంఘం చేయాలన్నారు.

వివిధ ప్రత్యామ్నాయ విధానాలను శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విధంగా పేర్కొన్నారు. రు. (1) ఒక లక్ష, అంతకుపైగా గల పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టి, దేశంలో ఆహారధాన్యాల రవాణా పైనా, ధరలపైనా నిర్బంధాలను పూర్తిగా తొలగించడం, (2) పట్టణాలలో రేషనింగ్ అమలు జరిపినా, లేదా అమలు జరపకగాని, 1964 వరకు వున్న పద్ధతిని, ఇంచుమించు స్వయంపోషకంగా ఉండే పెద్ద మండలాలను ఏర్పాటుజేయడం, (3) పట్టణాలలో రేషనింగ్ అమలు జరిపినా, లేక అమలు జరపకగాని, ప్రస్తుత ఆహార మండలాలు ఇలాగే ఉంచడం, (4) ఆహార ధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేయడం, గుత్త సేకరణ, పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్, కంట్రోల్ పద్ధతిపై పంపిణీ ఇవన్నీ ఈ విధానంలో చేరతాయి.

10 ఏళ్ల పాటు లోటు తప్పదని అంచనా

నిన్నటి ఈ సంఘ సమావేశం ముందుగల ప్రధాన పత్రాలలో వ్యవసాయ వస్తువుల ధరల నిర్ణాయక సంఘ నివేదిక ఒకటి. కనీసం పదేళ్లపాటు ఆహారధాన్యాల లోటు తప్పదని ఈ నివేదికలో అంచనా వేశారు.

1965—66కు దేశ అవసరాలు తీరేందుకు 950 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు కావాలంటూ, జనాభా పెరినా ఒక శాతం వంతు పెరుగుతున్నట్లు అంచనా వేశారు. అదా యాం పెరుగుదలను పరిశీలిస్తే, ఆహార ధాన్యాల కొనుగోలు కనీసం 3.5 శాతం ఎక్కువ కాగలదన్నారు. సాలీనా ఆహార ధాన్యాల ఉత్పత్తి 5 శాతం పెరుగుతున్నట్టు లెక్కకట్టినా, స్వయం పోషకత్వాన్ని చాలవరకూ సాధించడానికి దాదాపు పదేళ్లవుడుతుందని ఈ నివేదికలో పేర్కొన్నారు.

"రాజకీయ బాధితులు"

శ్రీ గోవిందరాజులునాయుడు కొత్త నిర్వచనం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1 : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ—ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు నిన్న శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ "రాజకీయ బాధితులు" అనే పదానికి కొత్త నిర్వచనం చెప్పారు.

"స్వాతంత్ర్య పోరాటంలో బాధలకు గురియైనవారు రాజకీయ బాధితులుకారు. ప్రస్తుతం నవభారతాన్ని పరిపాలిస్తున్న కొత్త తరగతి రాజకీయవేత్తలచే పీడించబడుతున్న అశేష ప్రజానీకం రాజకీయ బాధితులని" శ్రీ గోవిందరాజులునాయుడు నిర్వచించారు. అన్ని స్థాయిలలోను రాజకీయవేత్తల బోక్యం పెరుగుతున్నదని ఆయన అన్నారు. దేవాలయాలలోకి చొక్కాలతోను, లేదా చొక్కాలు ధరించకుండా ప్రవేశించారా అన్న మత వ్యవహారాలు సైతం రాజకీయస్థాయిలో నిర్ణయింపబడుతున్నవని ఆయన పేర్కొన్నారు.

యూనియన్ దేశీయాంగశాఖామంత్రి శ్రీ నందా జులై 28 న హైదరాబాద్‌కు వచ్చినప్పుడు బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వాగతమిచ్చారు

కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి "మేఘదూత్" అనే హిందీ గ్రంథాన్ని (తెలుగు "గబ్బిలం" అనువాదం) ఆవిష్కరించి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి అంకితం చేసినప్పుడు తీసినఫోటో ఇది. ఈ ఆవిష్కరణోత్సవం జులై 28 న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగింది.

బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవం

బందరులో

బందరు, జులై 29— ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 57 వ జన్మ దినోత్సవం కృష్ణా జిల్లా రైతు కాంగ్రెస్, వ్యవసాయ కూలీ కాంగ్రెస్ సంఘాల ఆధ్వర్యాన ఇక్కడ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విన్నకోట వెంకటస్వామినాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి చిత్ర పటాన్ని శ్రీ బ్రహ్మయ్య హాలులో జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఆవిష్కరించారు. సర్వ శ్రీ కొడాలి అంజనేయులు, వాయుడు నాగేశ్వరరావు, పడ్డి రంగారావు, పి. వి. నారాయణరాజు, పెసమర్తి లక్ష్మీపతి శాస్త్రి, ఎ. ఎస్. రావు, జి. జ్ఞాన ప్రకాశం, తురగా వెంకట్రావు, ఎన్. భక్తవత్సలం, ఎల్లంరాజు వెంకట్రావు, కె. పెరుమాళ్లు, పింగళి లక్ష్మీ నరసింహారావు గారలు శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఉపన్యసించారు. జిల్లా రైతు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. సీతారామిరెడ్డి వందన సమర్పణ చేశారు. శ్రీ చావరాల బ్రహ్మానందరావు, శ్రీ బ్రహ్మానందరెడ్డి చిత్ర పటాన్ని బహూకరించారు.

అవనిగడ్డలో

దివి తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో సమితి అధ్యక్షుడు శ్రీఅన్నపరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన శ్రీ బ్రహ్మానందరెడ్డి జన్మ దినోత్సవం జరిపారు. శ్రీ మండలి వెంకట కృష్ణారావు, శ్రీ పబుకూరు వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

—:o:—

జి ఎం. సాదిక్ ప్రకటన

శ్రీ నగర్, జూలై 29: శ్రీ మీర్జాఅన్వర్ బేగ్‌ను ఢిల్లీనుండి కాశ్మీరుకు ఆరోగ్య కారణాలపై తరలించవలచుకొంటే తనకు అభ్యంతరం లేదని కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ అన్నారు.

వినియోగదార్ల సహకార స్టోర్సు డైరెక్టర్ల బోర్డులు

రాష్ట్ర ప్రభుత్వంచే కొత్త ఏర్పాట్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ జులై 31 :

వినియోగదార్ల కేంద్ర సహకార స్టోర్సుకు ప్రభుత్వం నామినేట్ చేసిన ముగ్గురు డైరెక్టర్లలో ఒకరిని డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడుగా నామినేట్ చేయాలన్న ప్రతిపాదన ఒకటి కలదని, సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

స్థానికంగానూ అంతర్గతంగానూ ఉన్న వివాదాల వల్ల, తగినంత శ్రద్ధ లేకపోవడం వల్ల స్టోర్సుల మానేజింగ్ డైరెక్టర్లలో అధికులు సరిగా పనిచేయడం లేదని ఆయన చెప్పారు. డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడ్ని నామినేట్ చేసినందువల్ల, స్టోర్సుకు సరియైన పరిపాలనా అసంభవం, సమన్వయం, శ్రద్ధ సమకూరతాయని భావిస్తున్నామన్నారు.

భారత ప్రభుత్వ పథకం క్రింద, ఇంతవరకూ ఆంధ్రప్రదేశ్‌లో 15 కేంద్ర సహకార స్టోర్సులు ప్రారంభమైనవని శ్రీయుతులు మారారెడ్డి, వేమయ్యల ప్రశ్నలకు జవాబుగా మంత్రి చెప్పారు.

ప్రస్తుతం ఇవ్వబడుతున్న నిర్వహణ పెట్టుబడి ఋణం చాలదని పెక్కు స్టోర్సుల నుంచి విజ్ఞప్తులు వచ్చినవని ఆయన అన్నారు. వినియోగదార్ల సహకార స్టోర్సులకు అదనపు ఆర్థిక సహాయం కావలసిన విషయాన్ని గత డిసెంబరు నెలలో రాష్ట్ర స్థాయి సమన్వయ సంఘానికి పరిశీలన నిమిత్తం నివేదించామనీ, ఆ సంఘం ఈ విషయాన్ని ఒక ఉప సంఘానికి అప్పజెప్పిందనీ మంత్రి వెల్లడించారు. ఉప సంఘం నివేదిక కోసం వేచి ఉన్నామన్నారు.

శ్రీ కొండయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి ప్రత్యుత్తరమిస్తూ హైదరాబాద్‌లో కార్మిక సహకార సంఘాల సమాఖ్య అంటూ ఒకటున్నదని తెలియ జేశారు. ప్రాథమిక కార్మిక సహకార సంస్థలకు, నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించే సంస్థలకు మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరించటమూ, ప్రభుత్వ శాఖలు, గృహ నిర్మాణ మండలి, నగర పాలక సంఘం తదితర సంస్థల నుంచి పనులు స్వీకరించి ప్రాథమిక సంఘాలకు వాటిని అప్పగించటం, ప్రాథమిక సంఘాలకు సుశిక్షితులైన ఇంజనీరింగ్ సిబ్బందిని లభించ జేయటం ద్వారా సాంకేతిక సహాయాన్ని సమకూర్చటం, నిర్మాణరంగానికి అవసరమైన సాధన సంపత్తిని కొనుగోలు చేసేందుకు, కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రాథమిక సంఘాలకు లభించ జేయటం, ఈ సంస్థ ప్రధానోద్దేశమని మంత్రి వివరించారు.

సమాఖ్యకు 3 లక్షల 48 వేల రూపాయలను నిర్వహణ పెట్టుబడి ఋణం క్రింద, 5 లక్షల రూపాయలు వాటాధనం క్రింద ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీ రామస్వామి వెల్లడించారు. సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ సమాఖ్యకు అధ్యక్షులుగా ఉంటారనీ, పూర్తి కాలం చేసే ఎక్సిక్యూటివ్ అధికారిని సమాఖ్య నియమించిందనీ, అయన చెప్పారు.

1958—59, 60—61 సంవత్సరాల ఆడిట్ నివేదికలను, హైదరాబాద్ జిల్లా సహకార ఆడిట్ అధికారికి, కొన్ని పారపాట్లు, ఉన్నందున వాటిని సరిదిద్దటానికి తిప్పి పంపామనీ, ఆడిట్‌ను బకాయిలు లేకుండా త్వరగా పూర్తి చేయమని ఆదేశాలిచ్చామనీ మంత్రి చెప్పారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8;
మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.]

మంగళవారం; ఆగస్టు 3.

హైదరాబాద్ -ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 గానసుధ 7.45 ఖయాల్ 8.15 విజయవాడ వలె.

మ. 11.45 ఉన్నత పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.30 వాద్యగోష్ఠి 2.00 సుగమసంగీత్ 2.20 వయోలిన్ 2.30 పాఠశాలలకు (ఆంగ్లం).

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 బి వలె 7.15 బి వలె 7.45 రేడియో వార్తావాహిని 8.00 మీరు కోరిన పాటలు 9.30వి. అంకయ్య 10.00 ఖయాల్ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

కడప (265.5 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 6.00 నుండి రా. 9.30 వరకు

ఉ. 6.30 ఎ వలె 8.00 ఎ వలె.

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 2.10 కె. శేషాబాయ్ 2.30 ఎ వలె.

సా. 6.00 ఎ వలె 6.20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 జానపద గేయాలు 7.45 వలె 9.15 అభిజ్ఞం అభిప్రాయం 9.30 ఎ వలె 10.00 కె. శేషాబాయ్ 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 చతురంగం 7.30 సోజన్‌సింగ్ 8.15 ప్రాంజలి 8.30 కె. రాజామణి.

మ. 11.30 లలిత సంగీతం 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 వయోలిన్ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.30 గానసుధ.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 చిత్రరంగిణి 7.45 రేడియో వార్తావాహిని 8.00 ఉభయకుశలో పరి 8.15 లలిత సంగీతం 8.30 విశ్వవిద్యాలయాలు 9.30 వేణువు 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 64. మంగళగానం 6.55 అరుణోదయం 7.15 త.నా. 7.30 జి.ఎస్. బాలసుబ్రహ్మణ్యం 8.00 మధురగీతం.

మ. 12.30 పాఠశాలలకు 1.00 మాడర్‌నిష్టి 1.30 గానమంజరి 1.50 గీతమంజరి 2.00 త.నా.

సా. 5.30 ఎ.టి.పి. సంతానం, ఎ.ఎస్. గోవిందన్ 6.05 ప్రాంతీయ శ్రేయిది 20 గ్రామస్థులకు 7.15 త.నా. 7.30 సంగీతం 7.45 బి వలె 9.00 సంగీత 9.15 చిత్రగానం 9.30 మున్నేట్ర 9.45 ఇంక్కియవీడు 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి

(211.3 మీటర్లు)

ఉ. 6.45 ఎ వలె 7.15 సంగీతమంజరి 7.30 ఎ వలె.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 ఎ వలె 1.00 టి.ఎస్. సరోజిని 1.40 గీతమంజరి 2.00 మధురగీతం.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వలె 6.20 వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6.35 ఎ.టి.పి. సంతానం, ఎ.ఎస్. ఎస్. గోవిందన్ 7.15 క్విడ్ 7.30 నాటిక 10.00 సంగీతం 10.35 ప్రసార సమాప్తి.

ప్రభుత్వ ధనం సక్రమంగా వినియోగించాలి

శాసనమండలిలో పలువురు సభ్యుల అభిప్రాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 31 : ప్రభుత్వ నిధి వ్యయం దుబారాకాకుండా సవ్యంగా వినియోగించేటట్లు చూడాలని, గోదావరి వారేజి కట్టించాలని, ప్రజలకు నీళ్లు పంపే పథకాలను పునరుద్ధరించడంలో ప్రభుత్వం హెచ్చు శ్రద్ధను వహించాలని పలువురు సభ్యులు ఈ రోజు శాసన మండలిలో నిన్నటి ప్రసంగంపై ప్రవేశపెట్టబడిన అభినందన తీర్మానంపై జరిగిన చర్చలో మాట్లాడుతూ చెప్పారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్ష స్థానంలో ఉన్నారు. శ్రీ విష్ణుం సోమయాజులు (నేషనల్ డెమొక్రాట్) అంచనాల సంఘం పబ్లిక్ అకౌంట్స్ సంఘం భిన్న నివేదికలు ఆడిట్ రిపోర్టులు చూస్తే లక్షలు, కోట్ల రూపాయలు సవ్యముగా వినియోగం కావడంలేదని తేలుతున్నదని, ప్రభుత్వ ఋణాలు వసూలు చేయడానికి ద్రవ్యం సక్రమంగా వినియోగపడడానికి చర్య తీసుకోవాలన్నారు. దేశములో ఇంతా అత్యవసర పరిస్థితి ఉన్నప్పుడు దానిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం ఏమిచేసింది? అని అడిగారు.

శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి (కాంగ్రెస్): కొత్త రైల్వే మండలంలో గుంతకల్, వాల్తేరు శాఖలను చేర్చాలని చెప్పారు. ఎన్.జి.ఒ.ల కోర్కెలను సానుభూతితో పరిశీలించి వారి జీతభత్యాలు పెంచాలని సూచించారు. కుటుంబ నియంత్రణం మంచిదని కొందరు ఈ పద్ధతులు చెడ్డవనుకొందరు వైద్యులే చెప్పుతున్నప్పుడు ఆ ఫలితాలు పూర్తిగా పరిశీలించేవరకు కేంద్రానికి భయపడి రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాలు అమలుచేయరాదని, హితవు చెప్పారు. నగరంలోని ప్రసూతి ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలని, నడుము విరిగిన మధ్య తరగతిపై కొత్త పన్నులు పడకుండా చూడాలని తెలిపారు.

శ్రీ సదాశివం (కమ్యూ.) ప్రభుత్వ ఉద్యోగులలో అశాంతి రెచ్చకుండా ప్రభుత్వం వ్యవహరించాలి. పరిస్థితి రాకుండా వారి జీతభత్యాలు పెంచే సంగతి తీర్మానించాలన్నారు. కొత్త రైల్వే మండలంలో గుంతకల్, వాల్తేరు శాఖలు చేర్చాలని కోరారు.

శ్రీ పి. వి. రాఘవరెడ్డి (కాం) గనులు లైసెన్సుల దరఖాస్తులు పరిష్కారం 9 మాసాలు పట్టేది మూడేళ్లు అవుతోందని, ఇవి సత్వరం పరిష్కారం చేయాలని, పట్టా భూములు విషయంలోకూడా దరఖాస్తుదారుల కష్టాలు గమనించి ప్రకటన వేరే లేకుండా కలెక్టర్ సిఫార్సుపై భూములు ఇవ్వాలని సూచించారు. గూడూరు, ప్రభుత్వ ఆస్పత్రిలో వికిత్స సౌకర్యాలు ఆదర్శంగా జరుగుతున్నాయని చెప్పారు.

శ్రీ ఎన్.టి.పి.వి. కూర్మాచార్యులు (నేషనల్ డెమొక్రాట్) కళింగపట్నం పార్వతీపురం, నౌపడా, గుసువురం రైలుమార్గాలు విషయమై రాష్ట్రప్రభుత్వం పట్టించుకొని కేంద్రానికి చెప్పాలని, తాతలకాలంనుండి అందోళన చేస్తున్న వంశధార ప్రాజెక్టును సత్వరం నిర్మించాలని కోరారు. కేంద్రం ఇచ్చే సహాయాన్ని వినియోగించుకుని ఉపాధ్యాయుల జీతాలు పెంచాలని, బళ్లు నడిచేసే రోజుల సంఖ్య 220 నుంచి 200కు, 1200 గంటలనుంచి వెయ్యి గంటలకు తగ్గించాలని సూచించారు. కొత్తగా పెద్ద ఉద్యోగాలు సృష్టించుకక దుబారా తగ్గించి చిన్నవారి జీతాలు పెంచాలన్నారు.

తిరుపతిలో రెండవ ఘాట్‌రోడ్ పెంచడానికి అనుమతించకుండా గుర్రంకొండలో పబ్లిక్ స్కూలుకు తిరుపతి విధులనుంచి అనుమతించడం సబబుకాదని, తిరుపతిలో ఉండే వేదశాస్త్ర పండితుల జీతాలు పెంచనే లేదని తమ విచారాన్ని వెల్లడించారు.

శ్రీ ఎ. సీతారామిరెడ్డి (స్వతంత్ర) నాగార్జున సాగర్ ప్రాజెక్టు కేంద్రం నిర్వహించాలని, అప్పుడు విద్యావ్యాప్తి పంటి పథకాలు ప్రభుత్వం హెచ్చు వెచ్చింప వీలుపడుతుందని చెప్పారు.

శ్రీ అక్కల కోటయ్య (కాం) చేనేత వారి, వ్యవసాయ కూలీ స్థితిగతులు బాగు చేయడానికి హెచ్చు నిధులు కేటాయించాలని,, రాష్ట్రంలోని ఆహార మండలాలను రద్దు చేసి అంతా ఒకే మండలం చేయ

వియత్నాం సమస్యపై రష్యా ధోరణి: చైనా విమర్శ

పెకింగ్ ఆగస్టు 1:

అమెరికా దురాక్రమణ ప్రతిఘటనకు స్వస్తి చెప్పడానికి వీలుగా, దక్షిణ వియత్నాం ప్రజలను కంగారు పెట్టడానికి సోవియెట్ యూనియన్ ప్రయత్నిస్తున్నదని చైనా నిన్న ఆరోపించింది.

వియత్నాంలో పోరాటం అణు యుద్ధంగా పరిణమించుమన్న భయంపట్టిన క్రుశ్చేవ్ సిద్ధాంతాన్ని సోవియెట్ నాయకులు అనుసరిస్తున్నారని కూడా చైనా విమర్శించింది.

ఈ నెలలో హెల్సింకీలో జరిగిన ప్రపంచ శాంతి సమావేశాన్ని పీపుల్స్ డైలీలో ఒక వ్యాఖ్యాత వ్రాసిన వ్యాసంలో ఈ ఆరోపణలు వున్నాయి.

రష్యా, అమెరికా సంబంధాలపై వియత్నాం పోరాటం ప్రభావం

వాషింగ్టన్, ఆగస్టు 1—అమెరికా, రష్యా సంబంధాలను మెరుగుపరచు కొనడంలో కొత్తగా జరుగుతున్న కృషి పురోగతికి వియత్నాం పోరాటం విఘాతాన్ని కలిగించినదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ అంగీకరించారు.

అమెరికా, రష్యాల మధ్య 1964 జూన్‌లో కుదిరిన కాన్సులర్ సంబంధాల ఒప్పందంపై సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం సమావేశంలో శ్రీ రస్క్ ప్రసంగిస్తూ, వియత్నాం పరిణామాలతో రెండు దేశాల సంబంధాలు బెడిసి కొట్టనవసరంలేదనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రస్తుత వాతావరణం అంత అనుకూలంగా లేదని, అయినప్పటికి కాన్సులర్ సంబంధాల ఒప్పందం, నిరాయుధీకరణ సమావేశం వంటి వాటి పట్ల తాము ఎక్కువ శ్రద్ధను చూపవలసి వున్నదని, ఇలాంటి వాటి ద్వారానే ఏదైనా పురోగతిని సాధించగలమని ఆయన చెప్పారు.

(8 వ కాలం తరువాయి)

ఎప్పటికైనా సాధన సహకారం చేయగలదని వారు ఆశిస్తున్నారు.

సమితి పరిస్థితిపై ఆందోళన

సమితిలోని సంక్షోభాన్ని గురించి చర్చలలో ఉభయపక్షాలు ప్రత్యక్ష కర్మ మాయి. అయితే క్రమంగా శ్రీలంక [illegible] ఈ ఉభయపక్షాలు [illegible] ఈ ఉభయపక్షాలు అభిప్రాయపడ్డాయి.

ఆసియా, ఆఫ్రికాలలోని స్వాతంత్ర్యాలకు తగినంతగా ప్రాతినిధ్యం వుండేందుకు సమితి భద్రతామండలిని, తదితర సంస్థలను విస్తరించేయాలన్న సమితి నిర్ణయాన్ని అతిత్వరలో అమలుపరచవలసిన అవసరాన్ని ఈ ఉభయపక్షాలు గుర్తించాయి. ప్రపంచ సమస్యలను సర్వంగా పరిష్కరించే సంస్థ ఒక్కటే.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితి, పెరిగిపోతున్న అణ్వస్త్రాలదుస్థితి పూర్తి నిరాయుధీకరణకు ఎంతో ప్రాముఖ్యం వుందని భారత్, యుగోస్లావియాలు భావించాయి. జెనీవాలో నిరాయుధీకరణసంఘాన్ని తిరిగి జవహేజరచాలన్న అభిప్రాయాన్ని ఈ ఉభయపక్షాలు హర్షిస్తూ, ఈ సంఘం జరుపబడడం నిరాయుధీకరణ ఒప్పందాలను రూపొందించగలదనే ఆశను వ్యక్తపరిచాయి. అణ్వాయుధాల నిరాయుధీకరణకు అత్యవసరచర్యలు తీసుకోవాలని భారత్, యుగోస్లావియాలు కోరాయి.

సమితి నిరాయుధీకరణ సంఘం సిఫారసు చేసినట్లుగా సాధారణ అసెంబ్లీ సమావేశం త్వరలో జరగాలి.

భూగర్భంలో జరిగే అణ్వస్త్ర పరీక్షలను నిషేధించడంలో ఖండాంతరాలు అవసరం అరగరాదని కూడా ఈ రెండుదేశాలు గుర్తించాయి. ఈ నిషేధాన్ని అమలుజరపడానికి నిరాయుధీకరణ సంఘం ప్రయత్నాలు చేస్తుందనే ఆశను కూడా ఈ ఉభయ రాజ్యాలు వ్యక్తపరిచాయి.

సమితి, బాండుంగ్, బెల్గ్రేడ్, కైరో ప్రతినిధివర్గాలు అణ్వస్త్ర పరీక్షల నిషేధం కోరుకు ఎన్ని తీర్మానాలు చేసినప్పటికీ కొన్ని దేశాలు ఆ పరీక్షలను కొనసాగిస్తూనే వున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఏర్పడివున్న పరిస్థితి దృష్ట్యా అణ్వస్త్రపరీక్షల నిషేధాన్ని కాదనడానికి వీలులేదు.

అభివృద్ధి పొందిన, పొందుతున్న దేశాల మధ్యవున్న తారతమ్యాలు ప్రపంచంలోని పరిస్థితిని సరిగా పుంచడంలేదు.

వ్యాపారం, అభివృద్ధిపై సమితి జరిపిన సమావేశం తీర్మానాలు, సిఫారసులను అమలు పరిచే విషయంలో ఈ ఉభయ పక్షాలు తమ సంసిద్ధతను వెలిబుచ్చాయి.

భారత ప్రధాని శ్రీ శాస్త్రి యుగోస్లావియాలో జరిపిన స్నేహపూర్వక పర్యటనవల్ల ఈ ఉభయదేశాల మధ్యవున్న సంబంధాలు మరింత సౌష్ఠవంగా కాగలవనే ఆశను ఈ సంయుక్త ప్రకటనలో వెల్లడించడం జరిగింది. యుగోస్లావియాలో లాస, తన బృందం పర్యటించినప్పుడు యుగోస్లావియా చూపిన ఆదరాభిమానాలకు శ్రీ శాస్త్రి తన కృతజ్ఞతను వ్యక్తంచేశారు.

వీలైనప్పుడు భారతదేశ సందర్శించవలసిందిగా టీటో స్టాంబోలిక్ దంపతులను, టీటో దంపతులను శ్రీ శాస్త్రి ఆహ్వానించారు. వీరు ఈ ఆహ్వానాన్ని అంగీకరించారని ఈ సంయుక్త ప్రకటనలో వుంది.

రూ 50 వేల నల్లమందు

హైదరాబాద్‌లో స్వాధీనం: ఒకవ్యక్తి అరెస్టు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1: పోలీస్ లిమిటెడ్ కమిషనర్ శ్రీ పి. జనార్దన్, మీర్‌చౌక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. కృష్ణారెడ్డి, చార్మినార్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, శ్రీ గోవింద రెడ్డి, యశుత్పురా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. ఎస్. నాయుడు, చాదర్‌ఘాట్ ఎస్. ఐ. శ్రీ డి. పి. రాజా, రెయిన్‌బజార్ ఎస్. ఐ. శ్రీ చెన్నయ్య, సైదాబాద్ ఎస్. ఐ. శ్రీ కేశవ ప్రసాద్ వి. శివారీ, మీర్‌చౌక్ ఎస్. ఐలు శ్రీ బుచ్చిరెడ్డి, శ్రీ అయోధ్యయ్యల సహాయంతో ఉస్మాన్‌పురలోని అబ్దుల్ రహీమ్ అనే వ్యక్తిపై దాడిచేసి 50 వేల రూపాయం విలువగల నల్లమందును, గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు.

నిందితుడు 14 సంవత్సరాల నుంచి బొంబాయి నుంచి భోపాలను దిగుమతి చేసుకొంటూ నల్లమందువ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడని చెప్పబడుతున్నది. నిందితుని అరెస్టుచేసి, ముందుచర్య తీసుకొనడంకోసం ఎక్సయిజ్ శాఖకు అప్పగించారు. హైదరాబాద్‌నగర పోలీస్ కమిషనర్ శ్రీ ప్రహ్లాద్ సింగ్ సూచనలమేరకు డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీ హనుమంతరాయుడు ఆధ్వర్యాన ఈ దాడి జరిగింది.

రాష్ట్రపతిచే పోలీసు పతకం బహూకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1: శౌర్యప్రదర్శనం చూపడానికి ప్రదర్శించినందుకు పోలీసువెంగళు శౌర్యపతకాలు (రెండవ బెటాలియన్)లు చెందిన పోలీసు కానిస్టేబుల్ శ్రీ సురేష్‌చంద్రమిశ్రాకు రాష్ట్రపతి పోలీసుపతకాన్ని బహూకరించారు.

1964 జూలై 7 వ తేదీన కుమార్‌పూర్ పరిహద్దు చెలపలి చౌకీవద్ద శ్రీ మిశ్రా వాయుకత్వాన గస్తీదళం తిరుగుతుండగా, పరిహద్దుకు అవతలివైపునుండి సాయుధులైన కొందరు వ్యక్తులు చొచ్చుకువచ్చారు. ఈ వ్యక్తులకు సహాయంగా కొందరు సాయుధులైన పోలీసులు కూడా వచ్చారు. ఆ సమయంలో శ్రీ మిశ్రా, అతని బృందం ఎంతో ధైర్యసాహసాలతో ఆ చౌకీవద్ద రెండుగంటల పాటు హోరాహోరీగా పోరాడారు. ఇంతలో శ్రీ మిశ్రాబృందానికి సహాయం అందింది.

ఈ పతకంతోపాటు ప్రత్యేక ఎలవెన్సు కూడా శ్రీ మిశ్రాకు వస్తుంది.

నాగేశ్వరరావు పంతులుగారి పార్కు

పిల్లలకు ప్రత్యేకించాలని రోటరీ అధ్యక్షుని విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 1: గాంధినగరం మెయిన్ రోడ్లో యిదివరలో శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు పార్కుగా ప్రఖ్యాతిపొందిన స్థలంలో విజయవాడ రోటరీ క్లబ్బు వారు ఒక పిల్లలపార్కును, ఆటస్థలాన్ని, నాటకశాలను, విద్యాలయాన్ని నెలకొల్పాలని సంకల్పించారని అందుకు పురపాలక సంఘం వారు అవకాశం ఇవ్వాలని విజయవాడ రోటరీ క్లబ్బు అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు తమకు యీ రోజు సాయంత్రం దుర్గా భవనంలో విజయవాడ కాఫీ రిక్రియేషన్ కిరాణా, జనరల్‌మర్చంట్స్ అసోసియేషన్‌వారు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ విజ్ఞప్తి చేశారు. ఆయన గౌరవార్థం తేనీటి విందు చేశారు. విందులనంతరం అభినందన సభ జరిగింది. సభకు డా. టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు. క్రియులు మరుపిళ్లచిట్టి, కొంటెటి వెంకటేశ్వరరావు, చెంచు వాడయిబాబు, గ్రంథి లక్ష్మణస్వామి, వింతాపర్వారావు, శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు వ్యాపార రంగంలోను, విద్యారంగంలోను చేసిన సేవను ప్రశంసిస్తూ ప్రసంగించారు. విజయవాడ 3 టౌనులో అసలు గాంధి నగరం, హనుమాన్‌పేట ప్రాంతంలో బాలికలకు ప్రత్యేక హైస్కూలు లేదని ఆ కొరతను తీర్చటానికి కృషి చేయవలసిందని డా. చలపతిరావు సహకారాన్ని కూడా అర్థించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మెహర్‌బాబా భక్తులు శ్రీ సైగల్ (ఎం. పి.) ప్రసంగిస్తూ శ్రీ సుబ్బారావు మెహర్‌బాబా భక్తులని ఆయన బాధ్యతలను నిజాయితీగా నిర్వహించేందుకు బాబా ఆయనకు శక్తి ఇవ్వాలని ప్రార్థించారు. శ్రీ పొట్టి వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

సహకార సంఘాలు స్వశక్తిపై ఆధారపడాలి

— ముఖ్యమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 30: "సహకార సంఘాలు పొసుపొసు స్వయం సంపదపై ఆధారపడుతూ ప్రభుత్వ సహాయాన్ని తక్కువ పొందాలి. రైతులకు సకాలంలో అప్పులు యిచ్చేటట్లు లని సహకారంగా వినియోగపడే విధంగా ఆదనాయిక చేయాలి. పెట్టుబడి ఉత్పత్తికి అప్పులు తోడ్పడాలి." అని యువ్వాళ సాయంత్రం బర్కత్పురాలో ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకు నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ ఉత్సవానికి అర్థికమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

కేంద్రబ్యాంకు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి తమ స్వాగతోపన్యాసంలో తాలూకాకు ఒక బ్యాంకు చప్పున 174 బ్యాంకులు నడిచేస్తున్నాయనీ ఇచ్చిన అప్పులు దాదాపు అన్ని వసూలు అవుతున్నాయనీ, ఇప్పటి నరకు 1,07,435 రైతులకు, 2,632 అక్షల రూపాయలు అప్పుగా యిచ్చారని అన్నారు. దీర్ఘకాలపు తక్కావీ బుణాలు గూడ యీ సంస్థద్వారానే యిప్పించాలనీ, కృషి ఏకోన్ముఖం కావాలని చెప్పారు.

అర్థికమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ భవనానికి చరిత్రగలదనీ ఈ భూమితనఖాబ్యాంకు బాగా నడిచేస్తున్నదనీ, దీర్ఘకాలపు తక్కావీ బుణాలుగూడ యీ బ్యాంకుద్వారానే బట్వాడా చేయుంచయత్నిస్తున్నామనీ యిచ్చారే అది తీర్మానం అయిందనీ చెప్పారు. ప్రభుత్వం యిచ్చే రెండు కోట్లుగాక, మరొక రెండుకోట్ల రూపాయలు రిజర్వుబ్యాంకు నుంచి తెప్పిస్తానని అధ్యక్షులు హామీ యిచ్చారనీ, కోటికోట్ల రూపాయలు ఎలా ఖర్చుచేస్తారో చూడవలసి వున్నదనీ చెప్పారు.

సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి సహకార సభలన్నీ నడిపిస్తూ, ఈ సంఘాలు స్వయం సహాయం పొందుతూనీ, అధికారులనీ ప్రభుత్వంపైనా, రిజర్వుబ్యాంకుపైనా తమ్మన ఆధారపడరాదనీ అన్నారు.

గ్రామాలలో 100 కి 5 వంతులు డిపెంచర్లు ప్రారంభిస్తే 35 అక్షలు వస్తాయి. మరో 35 అక్షలు రిజర్వుబ్యాంకు యిస్తుంది. కనుక సరుపతి సంఘాలు నిజమైన పరపతి సంఘాలుగా పనిచేయాలని శ్రీ రామస్వామి విన్నవించారు. గతపాలుతప్ప యిప్పుడు 40, 50 అక్షల రూపాయలు పంచకుండా వుంటే బ్యాంకు యింతమొత్తాన్ని ఎలా పంచుతారో ఆలోచించుకోవాలనీ, యీ బ్యాంకు అత్యుత్తమంగా పటిష్టంగా పనిచేస్తోందనీ ఆయన అన్నారు.

పి. డబ్లు. డి. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ బ్యాంకులు రైతులకు బాధగా పరిణమించక సరియైన ప్రయోజనం వచ్చేటట్లు చూడాలని అన్నారు.

చరిత్రగల ఒక భవనం యీ బ్యాంకుకు దొరకటం సంతోషకరమనీ, ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో అన్నారు. దీర్ఘకాలబుణాల కార్యక్రమం బాగానే జరుగుతోంది. సహకార ఉద్యమం పొసుపొసు ప్రభుత్వంమీద ఆధారపడటం మానివేయాలి. సంఘంలోవున్న నిధిని రైతులకు అప్పులుయిచ్చి ఉత్పత్తి ఎక్కువచేయటానికి తోడ్పడాలి. పరిగా సూలుచేయటంలో శ్రద్ధ వహించాలి. ఈతి బాధలు వచ్చినప్పుడు రైతులుమండి బకాయిలు వసూలు చాయిదావేయడమప్పుడు. వడ్డీ భారణిలోగాక అప్పుయిచ్చేటప్పుడు ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించాలి.

ప్రధానమంత్రినైనా తప్పించవచ్చుగాని సహకారబ్యాంకు అధ్యక్షుని తొలగించటం కష్టమనీ తాము లోగడ చెప్పివున్నామనీ, సహకార ఉద్యమం సక్రమంగా నడిచేటట్లు అధికారులు చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

—:o:—

శాస్త్రితో నందా సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ వాణిజ్యశాఖామంత్రి శ్రీ మనూభాయిషా శుక్రవారం 28 వ తేదీన న్యూఢిల్లీలో హాంగ్‌కాంగ్‌నుంచి వచ్చిన పారిశ్రామిక ప్రతినిధివర్గంతో జరుపుతున్న సమస్యలు, ఇతర పరిశ్రమల అభివృద్ధికి సమస్యలు విషయంపై చర్చలు జరిపారు. హాంగ్‌కాంగ్ ప్రభుత్వం వాణిజ్య పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ డి. ఆర్. హోవ్స్ (ప్రతినిధివర్గ నాయకుడు) శ్రీ షాకు ఎడమప్రక్కన వున్నారు

గ్రామీణ గృహనిర్మాణాలకు ఋణ సహాయం పెంపు

— కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: గ్రామీణ గృహ నిర్మాణ పథకంక్రింద ప్రస్తుతం ఇంటి నిర్మాణానికయ్యే ఖర్చులలో ఋణసహాయాన్ని 67నుంచి 80 శాతానికి పెంచడానికి కేంద్ర గృహ నిర్మాణాల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

అంతేగాక, ఈ పథకం క్రింద ఋణాల పరిమితిని 2 వేల రూపాయలనుంచి 3 వేల రూపాయల వరకూ పెంచడం జరుగుతుంది.

గత ఏడాది చండీఘర్‌లో రాష్ట్రాల గృహనిర్మాణాల మంత్రులు సమావేశమై చేసిన సిఫారసులననుసరించి ఈ నిర్ణయాన్ని తీసుకొనడం జరిగింది.

ఈ కొత్త నిర్ణయాలు నేటినుంచి అమలులోకి వస్తాయి. గ్రామీణ గృహనిర్మాణ పథకం గ్రామాలను మార్చి వాటిని నమూనా గ్రామాలుగా రూపొందించడానికి కృషి చేస్తుంది. గ్రామీణుల ఆర్థిక పరిస్థితుల కనుగుణంగా ఈ అభివృద్ధి 8 నుంచి 10 సంవత్సరాలలోగా జరుగుతుంది.

—:o:—

భారత్, యుగోస్లావియా అమెరికా భృత్యులు

ఉత్తర వియత్నాం విమర్శ

టోక్యో, ఆగస్టు 1: భారత్, యుగోస్లావియా బ్రిటన్‌దేశాలు అమెరికాకు సేవకులుగా, ప్రచారకులుగా పనిచేస్తున్నాయని ఉత్తర వియత్నాం దినపత్రిక "విన్‌హాన్‌దాన్" నేడు విమర్శించింది.

వియత్నాంలో పోరాటాన్ని నిలుపుదలకై కృషిచేస్తున్న మరికొన్ని ఆసియా, ఆఫ్రికా మిత్రదేశాలనుంచి ఈ మూడు రాజ్యాలను వేరుచేసి ఆ పత్రిక సంపాదకీయంలో విమర్శించింది.

"ఆ మిత్ర దేశాలవారు అమెరికన్ సామ్రాజ్యవాదుల దారుణకృత్యాల నైజాన్ని గ్రహించి ఉండకపోవచ్చు. కొంత కాలానికో ముందో వారు జాన్సన్, మెక్‌నమారా బృందం రాక్షస పథకాలను అర్థంచేసుకుని తీవ్రంగా ఖండించగలరని మేము విశ్వసిస్తున్నాము.

అయితే ప్రపంచ ప్రజాభిప్రాయం, సామ్రాజ్యవాదుల పక్షానచేరి అటు ఇటూ తీరిక లేకుండా విదూషకులవలె అమెరికా మాయోపాయాలను బేషరతు చర్చల ప్రతిపాదనలను గురించి చేస్తున్న ప్రచారం విషయంలో మోసపోరు.

ఈ ప్రచారకులకు, భృత్యులకు, 1954 జినీవా ఒప్పందంపై సంతకాలుచేసిన దేశాలలో ఒకటైన జెనీవా సభ అధ్యక్ష రాజ్యాలలో ఒకటైనప్పటి ఆ ఒప్పందాలను ధ్వంసంచేసిన బ్రిటన్ ప్రతినిధి విల్సన్ నాయకత్వం వహిస్తున్నారు.

శ్రీ విల్సన్ ప్రక్కన శ్రీ టిటో, శ్రీ శాస్త్రి వున్నారని నాన్‌దాన్ చెప్పింది.

శ్రీ టిటో, శ్రీ శాస్త్రి బెల్‌గ్రేడ్‌లో జరిపిన చర్చలపైన ఆ పత్రిక వ్యాఖ్యానిస్తూ, ఇదివరకు కమ్యూనిస్టుగా వున్న శ్రీ టిటోతో యుగోస్లావియా రాజధానిలో శ్రీ జాన్సన్ ప్రత్యేక రాయబారి శ్రీ అవెరెల్ హారిమన్ సంభాషణలు జరిపారని వ్రాశింది.

బెల్‌గ్రేడ్‌లో జరిగిన ఈ సమావేశాలు త్రైపాక్షికమైనట్టివని, ఇందులో శ్రీ శాస్త్రి, టిటోలు హృదయపూర్వకంగా జాన్సన్ షరతులనే వల్లె వేశారని ఆ పత్రిక ఆరోపించింది.

—:o:—

ఉగాండా ప్రధాని బొంబాయి రాక

బొంబాయి, ఆగస్టు 1: ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటే, భారతదేశములో పదిరోజులపాటు పర్యటించే నిమిత్తం నేడు లండన్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

ఉగాండా విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎన్.ఎన్. ఒడాక్, వాణిజ్య, పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ లామెక్‌లుబోవాలుకూడా ఆయన వెంట వచ్చారు.

తిలక్ వర్ధంతి

విజయవాడ కాంగ్రెస్ సభలో పలువురి ప్రశంస

విజయవాడ, ఆగస్టు 1: విజయవాడ సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యర్యాన యీ ఉదయం యిక్కడ ఆంధ్ర రత్న భవనం భావనారాయణ హాలులో శ్రీ లోకమాన్య బాలగంగాధరతిలక్ 45 వ వర్ధంతి ఉత్సవం జరిగింది.

ఉత్సవ సభకు సిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు. శ్రీ తిలక్ భారత జాతి విముక్తికి చేసిన సేవల ప్రశంసిస్తూ శ్రీయుతులు కోటి సుబ్రహ్మణ్యం, చెన్నుపాటి శేషగిరిరావు, మల్లెం శ్రీరామమూర్తి, గుడివాడ పేరాజు బయనవీరరాఘవరావు, గుండు వెంకటేశ్వరరావు, పిళ్లానారాయణమూర్తి, వాగోతి సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పైని రాఘవరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

తిరుపతిలో సోవియట్ ఫిలిం వారోత్సవం

తిరుపతి, జూలై 31: సోవియట్ ఫిలిం వారోత్సవం యిక్కడ గత సోమవారం ప్రారంభమయింది. సోవియట్ చైనీకాన్సులు, సాంస్కృతిక సంబంధాల అధికారి యీ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో రష్యా భారతదేశాల ఆర్థిక సహకారాన్ని వివరించే ఫోటోగ్రాఫుల ప్రదర్శనం కూడ యీ ఉత్సవ భాగంగా ఏర్పాటు చేయబడింది.

'గొప్ప భారతీయుడు' అనే శీర్షికతో పండిత నెహ్రూ జీవితానికి సంబంధించిన సిట్టాలను వివరిస్తున్న ఒక ఫిలింను యీ సందర్భంలో ప్రదర్శించారు.

వైద్యానికి 15 కోట్లు

[1 వ పేజీ తరువాయి]

భాగం మందులు కొనడానికి వినియోగించడం జరుగుతుందని తెలియజేశారు.

సమాజంలో మందుల వ్యాపారుపాత్ర ప్రముఖమైనదని మంత్రి తమ ప్రసంగంలో అన్నారు. సమాజంలో ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యులకు ఎంతప్రముఖపాత్ర కలదో మందుల వ్యాపారులకు అంతే ముఖ్యపాత్ర వున్నది. కల్తీకలిపిన మందులను వ్యాపారులు అమ్మినట్లయితే అవి ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయని మంత్రి చెబుతూ వైద్యాలయాలను స్థాపించడంలో కంటే మందుల అమ్మకంపై నియంత్రణ చేయడానికి తాము అధిక ప్రాముఖ్యత యివ్వగలమని స్పష్టంచేశారు.

ప్రజలకు సేవచేయటంద్వారా వారి అభిమానాన్ని మందుల వ్యాపారులు పొందాలని యీ సమావేశానికి అధ్యక్షతవహించిన రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ శ్రీ ఖాదర్ అన్నారు. వ్యాపారంలో లాభాలు న్యాయంగా వున్నంతకాలం, వ్యాపారులు ప్రజాసేవను దృష్టిలో పెట్టుకొన్నంతకాలం ప్రజలు వ్యాపారులపై ఫిర్యాదులు చేయరు. మందులలో కల్తీకలపటం ఎక్కువయి ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లే పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వం ఇప్పుడు అనుసరిస్తున్న ఉదారవైఖరికి తిలోదకాలు యిచ్చి కటినవైఖరి అవలంబించుతప్పదని ఆయన వర్తకులను హెచ్చరించారు.

గత ఒకటిన్నర సంవత్సరాలుగా మందుల కంట్రోలుసంస్థ తమ పనిని బాగుగా నిర్వహిస్తోంది. మందుల వ్యాపారంలో ఎన్నో మోసాలూ, అవకతవకలు జరుగుతున్నాయి. 10 నుండి 30 రోజులపాటు 25 లైసెన్సులను నస్పెండు చేయటం, మరో 40 మంది వ్యాపారులపై కేసులు పెట్టడం జరిగింది.

అంతకుముందు మంత్రిని, తదితరులను అహ్వానిస్తూ, యీ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. దియోధర్ స్వాగతోపన్యాసం ఇచ్చారు.

ఈ సమావేశానికి వచ్చిన సందేశాలను శ్రీ దయాల్ ఆర్. దేశాయ్ చదివారు. ఆంధ్రప్రదేశ్ మందుల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు శ్రీ రమేష్ వందన సమర్పణ చేశారు.

ఢిల్లీ-బెల్‌గ్రేడ్ మధ్య సహకార విస్తరణ

(1 వ పేజీ తరువాయి)

చేయడం అత్యావశ్యకం. భద్రతా మండలి, తదితర సంస్థలలో ఆసియా, ఆఫ్రికా దేశాలకు ఇతోధికంగా స్థానం కల్పించేందుకై ఆయా సంస్థల సభ్యత్వాన్ని హెచ్చించాలన్న నిర్ణయాన్ని సమితి త్వరగా అమలు జరపాలి.

సాధారణ—సంపూర్ణ నిరాయుధీకరణ, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధాన్ని సాధించాలి. నిరాయుధీకరణపై ప్రపంచ మహాసభను జరపాలి.

ఘనంగా వీడ్కోలు

నిన్న సాయంత్రం బయగంటలకు ప్రధాని శ్రీ శాస్త్రి ఇక్కడినుంచి స్వదేశానికి బయలుదేరారు.

యుగోస్లావ్ ప్రధాని టీటర్ స్టాంబోలిక్, విదేశాంగ మంత్రి, తదితర మంత్రులు, చైనా మినహా మిగిలిన అన్ని దేశాల రాయబారులు విమానాశ్రయంవద్ద శ్రీ శాస్త్రికి వీడ్కోలు చెప్పడానికి వచ్చారు.

అమెరికా అధ్యక్షుని ప్రత్యేకరూత ఆవెరెల్ హారిమన్‌తో వియత్నాం సమస్యపై చర్చించే కార్యక్రమం ఉన్నందున అధ్యక్షుడు టిటో విమానాశ్రయానికి రాలేకపోయారు.

రాజ్యాధినేతలకు తగిన లాంఛనాలతో శ్రీ శాస్త్రికి యుగోస్లావ్ నాయకులు వీడ్కోలు చెప్పారు. వాద్య బృందాలు ఉభయ దేశాల జాతీయ గీతాలాలాపించిన తదుపరి యుగోస్లావియా అధ్యక్షుని అంగరక్షక దళం శ్రీ శాస్త్రికి సైనిక వందనం సమర్పించింది.

కైరోలో చర్చలు

కైరో, ఆగస్టు 1—బెల్‌గ్రేడ్‌నుంచి ఢిల్లీకి తిరిగి వెడుతూ భారత ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న రాత్రి ఇక్కడ గంటసేపు ఆగిన సందర్భంలో ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి మహమ్మద్ ఫౌజి తదితర అధికారులు విమానాశ్రయానికి వచ్చారు.

యుగోస్లావ్ అధ్యక్షుడు టిటోతో తాను జరిపిన చర్చలను గురించి ఐక్య అరబ్ రిపబ్లిక్ మంత్రులకు శ్రీ శాస్త్రి వివరించినట్లు తెలుస్తున్నది.

ప్రకటన పూర్తి పాఠం

సమిష్ట ప్రకటనలో ఇంకా కూడా ఉన్నది. "యుగోస్లావియా ప్రభుత్వం అధ్యక్షుడు జోసెఫ్‌బ్రాజ్ టిటో ఆహ్వానంపై భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి 1965 జులై 28 నుంచి 31వ తేదీవరకు యుగోస్లావియాలో అధికారపూర్వకంగా పర్యటన జరిపారు.

"యుగోస్లావియాలో తమ పర్యటన కాలములో భారత ప్రధాని, అధ్యక్షుడు టిటో, ప్రధాని పీటర్‌స్టాంబోలిక్‌లతో చర్చలు జరిపారు.

"ఈ చర్చలలో భారత ప్రతినిధివర్గ సభ్యులుగా విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరన్ సింగ్, భారత రాయబారి శ్రీ ఆర్.ఎన్. మణి, ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ ఎల్.కె. ఝా, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝా, ప్రధానికి సహాయ కార్యదర్శి శ్రీ సి.పి. శ్రీవాస్తవ పాల్గొన్నారు.

"యుగోస్లావియా ప్రతినిధివర్గ సభ్యులుగా విదేశాంగశాఖ కార్యదర్శి మార్కొనికెజిక్, విదేశ వాణిజ్యశాఖ కార్యదర్శి నికోలాజువెలోవిక్, సమాచారశాఖ కార్యదర్శి గస్టావ్‌వ్లాగావ్, భారత్‌లోని రాయబారి, తదితర అధికారులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

స్నేహాభివృద్ధిపట్ల హర్షం

పరస్పర విశ్వాసం, స్నేహం, నిర్మొహమాట పరత్వాలతో జరిగిన ఈ సంభాషణలలో ఉభయ దేశాల మధ్య సంబంధాలు పెంపుదల, ప్రధానమైన అంతర్జాతీయ సమస్యలపై వారు తమ అభిప్రాయలను పరస్పరం తెలుపుకున్నారు.

అన్ని రంగాలలో ఉభయ దేశాల మధ్య సహకారం కొనసాగుతుండటంపట్ల వారు సంతృప్తిని వ్యక్తపరిచారు. ఉభయదేశాల ప్రతినిధుల రాకపోకలు స్నేహ సంబంధాలకు దోహదం చేశాయి.

ఉభయదేశాల మధ్య సంబంధాలను పెంపొందించడానికి వారు తమ కొర్కెను, సంసిద్ధతను వ్యక్తపరిచారు.

గత పదేండ్లలో ఉభయ దేశాల మధ్య వాణిజ్యం ఎన్నో రెట్లు పెరగడంవల్ల తమ సంతృప్తిని ప్రకటిస్తూ, దానినింకా విస్తృతం చేయాలని అంగీకరించారు.

మన్నుమార్పిడి ఏర్పాటు పెంపొందడంతో పాటు పరిశ్రమలరంగంలోకూడా పరస్పర సహకారము అవసరమని వారు అంగీకరించారు.

ఈ సహకారంవల్ల ఈ రెండు దేశాలు కలసి ఇతర దేశాలలో పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉంటుంది. ఉభయ దేశాలలో సాంకేతిక రంగాలలో సాధించే పరిణామాలను పరస్పరం తెలియచేసుకుంటూ ఉంటారు. భారత దేశంలో పరిశ్రమలను నెలకొల్పే విషయంలో సహాయాన్ని కొనసాగించడానికి యుగోస్లావియా సంసిద్ధతను ప్రకటించింది.

పరస్పర సహకార విస్తరణ

ఉభయదేశాలకు చెందిన శాస్త్రవేత్తలు సాంస్కృతిక ప్రతినిధి బృందాలు, పత్రికా రచయితలు పరస్పర పర్యటనలవల్ల

గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం

భారతదేశంలో పరిశీలన

హైదరాబాదు, జూలై 31: ప్రభావ పరిశీలనా విధానం అమలుకు ఎన్నికైన మన్నారు దేశాలలో భారతదేశం ఒకటి. గ్రామీణ సమస్యలకు సంబంధించి ఇంతవరకు జరిగిన కృషిలో కర్లా ఇది పెద్దదిగా వుండగలదని సమాలోచకాన, జాతీయసంస్థ సోషియాలజీ డైరెక్టరు డాక్టరు ప్రదీప్తిరాయ్ వెల్లడించారు.

డాక్టర్‌రాయ్, జూలై 4 నుండి జెనీవాలో యునెస్కో ఆధ్వర్యాన జరిగిన పలవో సమావేశానికి భారతదేశం తరఫున ప్రతినిధిగా వెళ్లారు.

హైదరాబాదులోని సమాజ వికాసాభివృద్ధి జాతీయసంస్థ సహకారంతో మిచిగాన్‌రాష్ట్ర విశ్వవిద్యాలయం భారత దేశంలో ఈ విధానం అమలు జరుపుతుంది.

ఈ విధానం క్రింద గ్రామీణులపై వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం గూర్చి జాతీయస్థాయిలో పరిశీలన జరుగుతుంది. పాఠ్యపుస్తకాల నిమిత్తం ఎన్నికైన మూడు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ కేంద్రపాలిత రాష్ట్రాలు వున్నాయి.

ఆసియాలో ఇండియామా, ఆఫ్రికాలో నైజీరియామా, దక్షిణ అమెరికాలో బ్రెజిల్‌ను ఈ పరిశీలనకు ఎన్నుకున్నారు. దీనిలో ఎక్కువగా 1.2 మిలియన్ డాలర్లు, భారతీయ కరెన్సీలో వ్యయం కానున్నది.

మిచిగాన్ విశ్వవిద్యాలయం, అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సహకారసంస్థ, కరువుతో అమలు జరిగే ఈ కార్యక్రమం డిసెంబరులో ప్రారంభం కానున్నది. పూర్తి అవటానికి నాలుగు సంవత్సరాలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమమును యునెస్కో ప్రతినిధులు సందర్శించారు, మిచిగాన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసరు శ్రీ లోబర్సు సమన్వయకర్తగా వుంటారు. వీరు గాక మరో ముగ్గురు అమెరికన్ ప్రొఫెసర్లు శ్రీయుతులు డా. ఫ్లీజల్ డా. కేవిన్, డా. టీజర్‌మేయరు ఈ ప్రాజెక్టు పని మీద డిసెంబరులో హైదరాబాదుకు రానున్నారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన భారతీయ డైరెక్టరు డాక్టరు ప్రదీప్తిరాయ్ ఆధ్వర్యంలో ప్రాథమిక సిద్ధాంతాలపై పనిచేస్తున్నారు.

యునెస్కో కొత్తగా సాంఘికాభివృద్ధి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

—:o:—

పారిస్, జూలై 30—లండన్ మార్కెట్లో 80 నుండి 100 టన్నుల దాకా బంగారం కొనుగోలుకు తమవంతగా చైనాకు కొత్త రుణాన్ని విడుదల ఉన్నట్లు, చైనా అంతర్జాతీయాధికార సంస్థ అధ్యక్షుడు నిన్న ఇక్కడ పత్రికటించారు.

రాయలసీమ గ్రామోద్యోగుల కోరికలు

సానుభూతితో పరిశీలన: రెవెన్యూ మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31: రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి శ్రీ మూకల రాజు చంద్రారెడ్డి రాయలసీమ గ్రామోద్యోగుల కోరికలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని నేటిక్కడ హామీ ఇచ్చారు.

రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం చూతాన అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ ఎల్. చిన్నపురెడ్డి (శాసనసభ్యుడు) నేటి సాయంత్రం జరిపిన తేనేటి విందులో మాట్లాడుతూ రెవెన్యూమంత్రి పై విధంగా అన్నారు.

శ్రీ చిన్నపురెడ్డి స్వాగతం చెబుతూ, గ్రామోద్యోగుల కోరికలను సానుభూతితో పరిశీలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి శాసనసభ సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారలు కూడా హాజరయ్యారు.

రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం అంతా గ్రామోద్యోగుల పైనే ఆధారపడి ఉన్నదనీ, తామందరూ ఆ శాఖకు చెందినవారేనని అన్నారు. అందువల్ల గ్రామోద్యోగుల సమస్యలు తెలిసినప్పటికీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కొన్ని బాధ్యతలను నిర్వహించవలసి ఉంటుందనీ, వాటికి వ్యతిరేకంగా పోలేమనీ, అందువల్ల గ్రామోద్యోగుల కోర్కెలను పరిశీలించి అవసరమైన చర్యలను ప్రభుత్వం తప్పక తీసుకుంటుందనీ, హామీ ఇచ్చారు.

—:o:—

హైదరాబాద్, జూలై 31: సర్వశ్రీ వి. పి. రామచారి(ఎం. ఎల్. సి.) టి. ఎస్. మూర్తి, ఎం. ఎస్. ఎస్. శర్మగారలతో కూడిన ఆంధ్రప్రదేశ్ రేడియో శ్రోతల సంఘం ప్రతినిధి వర్గం కేంద్ర రేడియో, సమాచార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని హైదరాబాద్‌లో వెలకోల్పు ప్రతిపాదిత 50 కిలోవాట్లు పిడిటుం షార్ట్‌వేవ్ ట్రాన్స్‌మిటర్ వెలకొల్పిన తర్వాత కూడా, ప్రస్తుతం వున్న 5 కిలోవాట్లు మీడియం వేవ్‌ట్రాన్స్‌మిటర్‌ను ఇక్కడనే వుంచాలని అర్థిస్తూ ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

కేంద్ర రేడియో, సమాచార శాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 28 వ తేదీన హైదరాబాద్ జూబిలీహాల్‌లో నెహ్రూ స్మారక సంఘం సమావేశంలో ప్రసంగించినప్పటి చిత్రం ఇందులో సంఘం అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కూడా చూడవచ్చు

రాష్ట్ర వార్తలు

సరిహద్దులలో రక్షణ చర్యలు

రాజమండ్రి సభలో కర్నల్ రాజు వివరణ

రాజమండ్రి, జూలై 29: నిన్న సాయంత్రం పురపాలక భవనంలో స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ మీర్ ఇక్బాల్ అలీ అధ్యక్షతను రోటరీ సమావేశం జరిగింది. రక్షణ శాఖ ఉపమంత్రి కర్నల్ డి. ఎస్. రాజు ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "మన దేశ రక్షణ సరిహద్దులలో ఇప్పుడు చాల పటిష్ఠంగా ఉన్నది. మనకు అత్యవసరంగా కావాల్సిన అనేక ఆధునిక పరికరాలు అమెరికా రష్యాల సహాయంతో సేకరించాము. మన రక్షణ శాఖ శాస్త్రీయ పరిశోధన విభాగం ఎంతో చురుకుతో కుశాగ్రబుద్ధితో పురోగమించి, ఇతర రాజ్యాల ఆధునికాయుధాలతో పరితూగగల ఆయుధాలను తయారు చేసి ఇవ్వాలి. సరిహద్దుల రక్షణ పట్ల అజాగ్రత్తగా ఏమీలేము. 1962లో చైనా ముప్పు వచ్చిన నాటికి లేని జాగ్రత్త ఇప్పుడెంతో గుణపాఠం నేర్చి, పటిష్ఠతకు తోడ్పడింది.

కన్పి బాడులో పాకిస్తాన్ స్థలమూ జాలమూ తూటి తూటి రంగంలోకి దిగింది. జాతి మన వీరులు వెంటనే ప్రత్యుత్తరాలు. అంటూ మన దేశరక్షణ పటిష్ఠతను గురించి వివరించారు. యుద్ధంలో పాకిస్తాన్ ఇండియాను జయించడం కల్ల అనీ, దీర్ఘకాల యుద్ధ కలహం ఉభయ దేశాలకూ కీడునీ డాక్టర్ రాజు ఉద్ఘాటించారు.

శ్రీ మీర్ ఇక్బాల్ అలీ డాక్టరు రాజుకు స్వాగత మిచ్చారు. డాక్టర్ ఎస్. ఎస్. ప్రకాశరావు డాక్టర్ రాజు జీవిత చరిత్ర వివరించి పరిచయం చేశారు. శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య రోటరీ గవర్నరు ప్రతినిధిగా నియమించబడినట్లు ప్రకటించారు. శ్రీ వి. అప్పారావు వందన సమర్పణ కావించారు.

(స్వ. వి)

వీరేశలింగం పాఠశాల భవనం

జీర్ణోద్ధరణ సంఘం విజ్ఞప్తి

రాజమండ్రి, జూలై 23: స్వర్గీయ వీరేశలింగం పంతులుగారు, పిఠాపురం మహారాజావారి సహాయంతో 1911 లో నిర్మించిన పాఠశాల భవనానికి అత్యవసరంగా మరమ్మతులు జరుగవలసి ఉన్నాయనీ, పాఠశాల పూర్వవిద్యార్థులు, ప్రజలు ఉదారంగా విరాళాలు ఇచ్చి ఇందుకు తోడ్పడాలనీ విజ్ఞప్తి చేస్తూ వీరేశలింగం థియోసాఫిక్ హయ్యర్ సెకండరీ పాఠశాల పూర్వవిద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ అల్లు భాస్కరరావు ఒక ప్రకటన చేశారు.

భవనం పునరుద్ధరణకు సుమారు రు. 20 వేలు కావలసి ఉంటుందని అంచనా వేయబడిందనీ, విరాళాలు పంపదలచినవారు, దిగువ చిరునామాకు పంపవచ్చునని ఆయన వివరించారు. వీరేశలింగం పూర్వవిద్యార్థుల సంఘం పునరుద్ధరణసంఘం కార్యదర్శి, రాజమండ్రి.

గుడివాడలో రంపకోత

పరివారల సంఘం ఎన్నిక

గుడివాడ, జూలై 31—స్థానిక తంపకోత పరివారల సంఘం 1965—66 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గమును ఎన్నుకున్నారు. సర్వశ్రీ శివరం శాంతరాజు (అధ్యక్షుడు) పాడుగు వెంకటేశ్వర్లు (కార్యదర్శి) చాట్రగడ్డ శోభనాద్రి (సహాయ కార్యదర్శి) దూసరి వెంకటస్వామి (కోశాధికారి) రేపల్లి సుబ్బయ్య, కోట సుబ్బారావు, రేపల్లి వెంకటరత్నం, పూసూరి పసంతరావు (సభ్యులు).

గిరిజన మహిళ ఆదర్శం

విశాఖపట్నం, జూలై 27: శ్రీమతి జన్నిగంగు అనే గిరిజన స్త్రీ— తనకున్న పది యకరములూ అనంతగిరి— వంచాయతీ భవనముల నిర్మాణమునకు— దాన పట్టాదాసి ఇచ్చింది.

ఈమె స్వగ్రామం—దండబాడు. కొద్ది కాలం క్రిందట భర్త మరణించాడు.— ఈ పది యకరములూ—ప్రాథమిక వైద్యశాల—ఉద్యోగస్థుల గృహములూ, ఆఫీసు భవనమూ నిర్మిస్తారు.

ఈ జిల్లాలో గిరిజనులలో పురోగమన మనేదూ—సామాజిక వికాసమనేదూ— ఈ విరాళము నిదర్శనము.

(స్వ. వి)

శ్రీమతి తాయారమ్మ ఛారిటీస్

10మంది విద్యార్థినులకు వేతనం ఏర్పాటు

గుంటూరు, జూలై 31: శ్రీమతి చిట్టూరి రంగనర్లి తాయారమ్మ ఛారిటీస్ బోర్డు ట్రస్టీలు సమావేశమై 10 మంది విద్యార్థినులకు ఈ సంవత్సరం స్కాలర్‌షిప్పులు ఇవ్వటానికి తీర్మానించారు. అందులో 2 ఎం.బి.బి.ఎస్., 1 బి.కాం, 1. బి.ఏ. 3 పి.యు.సి., 1. ఉభయ భాషా ప్రవీణ, 2 ఎస్.ఎస్.ఎల్.సి., విద్యార్థినులకు ఇవ్వాలని నిర్ణయం. ఆ ఛారిటీసు ఆస్తిని ఇంకా వృద్ధి పరచి వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువమందికి స్కాలర్‌షిప్పులు ఇవ్వాలికూడా ఈ బోర్డు సమావేశములో తీర్మానించారు.

ప్రెండ్సు రిక్రియేషన్ క్లబ్

9 వ వార్షికోత్సవం

గుంటూరు, [illegible]

సాంస్కృత రంగంలో క్లబ్ అభ్యున్నత మార్గాన పురోగమించాలని ఇక్కడ ప్రెండ్సు రిక్రియేషన్ క్లబ్ సమ వార్షికోత్సవంలో పలువురు ప్రముఖులు సూచించారు. క్లబ్ ఆవరణలో జరిగిన యీ వార్షికోత్సవ సభకు అమెరికన్ కల్చరల్ సెంటర్ డైరెక్టరు శ్రీ సి. జనార్దనం అధ్యక్షత వహించారు. క్లబ్ అధ్యక్షులు శ్రీ టి. కోటేశ్వరరావు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ ఎం. జగన్మోహనరావు నివేదిక సమర్పించారు.

శ్రీయుతులు హరి అదిశేషు, త్రిపురనేని లక్ష్మయ్య గుప్త, ఎ. ఎస్. ఎస్. మూర్తి, పచ్చివులుసు రామలింగం ప్రసంగించారు. క్లబ్‌లో సేవ చేసిన సభ్యులకు డా. శ్యామలాదేవి బహుమతి ప్రదానం చేశారు. నూతన కార్యదర్శి శ్రీ నూనె వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. అనంతరం అమెరికన్‌కల్చరల్ సెంటర్ వారు ఫిలిం ప్రదర్శనం చేశారు.

యడ్లపల్లి పంచాయతీ ఉపఎన్నిక

తెనాలి, జూలై 20: తెనాలి తాలూకా యడ్లపల్లి గ్రామ పంచాయతీ బోర్డులో 6 వ వార్డులోని సభ్యుడు చనిపోయిన కారణంగా జూన్ 14 వ తేదీన ఉపఎన్నికలు జరిగినవి. ఎన్నికలు తీవ్రమైన పోటీలు జరిగి హైకోర్టు స్టే ఆర్డరు మూలంగా ఫలితాలు ప్రకటించడం జరగలేదు. హైకోర్టువారు స్టే ఆర్డరు రద్దుచేసిన కారణంగా జూలై 14 వ తేదీన యడ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెనాలి డిప్యూటీ కలెక్టరు శ్రీ అతెళ్ల సత్యనారాయణమూర్తి ఓట్లు లెక్కించి శ్రీ వేజళ్ల వెంకటరామయ్యకు 164 ఓట్లు ఆయన ప్రత్యర్థి శ్రీ మన్నె రాధాకృష్ణమూర్తికి 123 ఓట్లు వచ్చినట్లు ప్రకటించుచూ, శ్రీ వేజళ్ల వెంకటరామయ్య 41 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ప్రకటించారు. 5 ఓట్లు మాత్రం చెల్లలేదు.

(స్వ. వి.)

నెల్లూరు మండల వేద పరిషత్తు

నెల్లూరు, జూలై 31: నెల్లూరు మండల వేద పరిషత్తు అష్టాదశ వార్షిక సమావేశము శ్రీ కూనం కోటిరెడ్డి అధ్యక్షతన సమావరించి ముప్పాళ్ల గ్రామమందు ఈ నెల 16, 17 అందు చక్కగా జరిగింది. ఈ సమావేశమునకు నెల్లూరు జిల్లా యందు గల క్రమాంత స్వీధ్యాయులైన వేద పండితులందరును హాజరైరి.

తెనాలి వేద సంస్కృత కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వాజపేయయాజుల వెంకటేశ్వరశాస్త్రి రెండు దినములును, వేదమును వేద ప్రాశస్త్యమును గురించి మహోపన్యాసము నొసగిరి. సుమారు 500 మంది గ్రామస్థులు సభలకు హాజరైరి.

అధ్యాపకులకు, విద్యార్థులకు ఈ పరిషత్తు వారు రు 500 — బహుమానములు ఇచ్చిరి. ఉపన్యాసములనొసగిన వాజపేయయాజుల వెంకటేశ్వరశాస్త్రిగారికి ఈ పరిషత్తువారు రు 116 —లు ఇచ్చి సత్కరించిరి. అతిథులకు శ్రీ కూనం కోటిరెడ్డిగారు రెండు రోజులును చక్కని అతిథ్యము నొసగిరి. కార్యదర్శి శ్రీ అనధాసం వెంకటసుబ్బు నరసయ్య వందన సమర్పణలో సభ జయప్రదంగా ముగిసినది.

తణుకు పాఠశాల ఎన్. సి. సి. కేడట్లు

తుపాకి ప్రేల్చటంలో శిక్షణకు ఏర్పాటు

ఏలూరు, జూలై 22: పశ్చిమగోదావరి జిల్లా విద్యావిషయక స్థాయి సంఘం ఈ 20వ తేదీన సమావేశమై తణుకులోని బహుళ్ళా సాధక పరిషత్సంస్థ పాఠశాల ఎన్.సి.సి. కేడెట్లుఉపయోగార్థం తుపాకులు పేల్చడంలో శిక్షణ యిచ్చే నిమిత్తం సైజు రేంజీ ని ఏర్పాటు చేసేందుకు రు 1000 మంజూరు చేసింది. ఇందునిమిత్తం కేంద్ర ప్రభుత్వం వారు కూడా రు 1800 మంజూరు చేశారు. సమావేశానికి పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వేగేశన కనకదుర్గా వెంకటనత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

జిల్లాలోని పరిషత్తు ఉన్నత పాఠశాలలో 100 మందికి పైగా విద్యార్థినులు గల పాఠశాలలో "సంగీతము— కుట్టుపని" బోధించడానికి ఏర్పాటు చేశారు.

అంతర్జాతీయ శిశు సహాయ సంస్థవారి అధ్యర్థాన్ని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం యిచ్చే పథకం అమలు జరుగుతున్న 18 నమితులకు నమితికి రు 100 చొ. గ్రాంటు మంజూరు చేశారు. (స్వ వి.)

ఓంగోలు డివిజన్‌లో 40 గ్రామాలకు విద్యుచ్ఛక్తి

గుంటూరు, జూలై 31: ఒంగోలు డివిజన్‌లోని 40 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లై చేయటానికి ఈ సంవత్సరం 15 లక్షలురూపాయలు ఖర్చు చేస్తున్నారు. తృతీయ ప్రణాళికలో బృహత్తర పథకం క్రింద చేర్చబడిన పనులు పూర్తిచేయబడుతాయని, ఒంగోలు డివిజనల్ ఇంజనీయరు శ్రీ జి. వెంకటేశ్వర్లు (విద్యుచ్ఛక్తి) ప్రకటిస్తున్నారు.

బాపట్ల సమితిలోని పమిడిమర్రు గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయిచేసే పని త్వరలోనే చేపట్టి డిసెంబరు ఆఖరుకల్లా పూర్తి చేస్తామని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

గుడివాడలో అగ్నిప్రమాదం

22 కుటుంబాలకు నిరాశ్రయం

గుడివాడ, జూలై 31: గత 24వ తేదీ స్థానిక శ్రీనివాస సినీమాహాలు సమీపంలో రెండు వరసలు పూరి పాకలు అగ్ని ప్రమాదమునకు గురిలయి 22 కుటుంబాలవారు నిరాశ్రయులుతైనారు. స్థానిక అగ్నిమాపక దళం వారు వెంటనే వచ్చి మంటలను ఆర్పారు. వీరికి స్థానిక పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కటారి సత్యనారాయణరావు అగ్ని బాధితులకు ఆశ్రయమిచ్చి భోజన సదుపాయములు చేశారు.

(స్వ. వి)

గుడివాడలో నేరాలు-శిక్షలు

గుడివాడ, జూలై 31: స్థానిక పర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ యస్. హుశేనరావు, టౌను పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కె. రాజమోహనరావు సహాయంతో స్థానిక సినిమా హాలుల మీద, వ్యభిచార గృహముల మీద క్లబ్‌లమీద, దాడులు జరిపి ఐ. పి. సి. 294 క్రింద 18 మంది వ్యభిచారిణులమీద, 18 మంది జూదరులపైన, సినీమాహాలులో పొగ పీల్చిన 50 మంది పైన, 66 మందిపై ట్రాఫిక్ రూల్సు క్రింద కేసులు పెట్టారు. వీరందరికీ స్థానిక ఫస్టుక్లాసు బెంచి మేజిస్ట్రేటు శ్రీ శివరామకృష్ణ జరిమానాలు విధించారు.

(స్వ. వి)

శ్రీ తుమ్మలపల్లి కుటుంబరావు మృతి

గుడివాడ, జూలై 31: స్థానిక పట్టణ ప్రముఖులు శ్రీ తుమ్మలపల్లి కుటుంబరావు పంతులుగారు గత 24వ తేదీన మరణించారు. కొద్ది కాలంగా అస్వస్థులుగా ఉన్నారు. వీరి వయస్సు 68 సంవత్సరములు. 5 గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. వీరు లోగడ పంచాయతీ బోర్డు అధ్యక్షులుగా వీరాంజనేయస్వామి వారి దేవస్థానం ట్రస్టీగా చాలా కాలం పని చేశారు.

(స్వ. వి)

తులుపాకి పాఠశాల

ఎన్. సి. సి. కేడట్లు

తులుపాకి ప్రేల్చటంలో శిక్షణకు ఏర్పాటు

ఏలూరు, జూలై 22: పశ్చిమగోదావరి జిల్లా విద్యావిషయక స్థాయి సంఘం ఈ 20వ తేదీన సమావేశమై తణుకులోని బహుళ్ళా సాధక పరిషత్సంస్థ పాఠశాల ఎన్.సి.సి. కేడెట్లుఉపయోగార్థం తుపాకులు పేల్చడంలో శిక్షణ యిచ్చే నిమిత్తం సైజు రేంజీ ని ఏర్పాటుచేసేందుకు రు 1000 మంజూరు చేసింది. ఇందునిమిత్తం కేంద్ర ప్రభుత్వం వారు కూడా రు 1800 మంజూరు చేశారు. సమావేశానికి పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వేగేశన కనకదుర్గా వెంకటనత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

జిల్లాలోని పరిషత్తు ఉన్నత పాఠశాలలో 100 మందికి పైగా విద్యార్థినులు గల పాఠశాలలో "సంగీతము— కుట్టుపని" బోధించడానికి ఏర్పాటు చేశారు.

అంతర్జాతీయ శిశు సహాయ సంస్థవారి అధ్యర్థాన్ని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం యిచ్చే పథకం అమలు జరుగుతున్న 18 నమితులకు నమితికి రు 100 చొ. గ్రాంటు మంజూరు చేశారు. (స్వ వి.)

గ్రామాలలో ఆరోగ్యాభివృద్ధికి మార్గాలు

డా॥ ఎస్. దక్షిణామూర్తి ప్రసంగ కార్యక్రమం

వాల్తేరు, జూలై 24: ఆంధ్ర వైద్య కళాశాలలో ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైరు అయిన డా. ఎస్. దక్షిణామూర్తి, జూలై 31 వ తేదీన, ఆగస్టు 7 వ తేదీన అంధ్రవిశ్వవిద్యాలయం ఆవరణలో రెండు ఉపన్యాసాలు ఇస్తారు.

జూలై 31 వ తేదీన డా. దక్షిణామూర్తి "మన గ్రామాలలో ఆరోగ్యాభివృద్ధికి మార్గాలు" అన్న విషయంపై ప్రసంగిస్తారు. ఆగస్టు 7 వ తేదీన "ఈ అదర్శాన్ని అమలు చేసే పద్ధతులు" అన్న విషయంపై ఉపన్యసిస్తారు. రెండు ఉపన్యాసాలు సాయంత్రం 5—30 గంటలకు ఏర్పాటు అవుతాయి.

బైలడిల్లా నుంచి ఇనుప ఖనిజం ఎగుమతి

విశాఖపట్నం, జూలై 27: ప్రస్తుతము "బైలడిల్లా ఇనుప ఖనిజము 90 వేలు లక్షటన్నుల మధ్య — యంత్రముల సహాయము లేకుండానే—తీయటం జరిగిందనీ, ఈ ఖనిజము ఎగుమతి లేకుండా బైలడిల్లా కొండల వద్ద పడి ఉందనీ, గోదావరి నది మీదుగా పడవల మీద రాజమండ్రి లేనుకు వచ్చి—కాకినాడ రేవు మీదుగా ఎగుమతి చేయుటకు—అనుమతిని ఇమ్మని — "మినరల్స్ అండ్ మెటల్సు కార్పొరేషను బ్రాంచి (విశాఖపట్టణము) కేంద్ర ప్రభుత్వమునకు వ్రాశారు. కొద్ది రోజులలో కేంద్ర ప్రభుత్వము నుంచి అనుమతి రావటం జరుగుతుంది.

(స్వ. వి

కొవ్వూరులో వ్యాసజయంతి

కొవ్వూరు, జూలై 31: సంస్కృత విశారదశాఖ కొవ్వూరుశాఖ ఆధ్వర్యమున, వ్యాసజయంతి, ఇటీవల ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠ ఆవరణములో పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ పి.ఎల్. శివరాంగారి అధ్యక్షతను, జరిగింది.

అధ్యక్షులవారు సంస్కృత భాష ప్రాశస్త్యమును గురించి మాట్లాడుతూ, అందరూ సంస్కృత భాషను నేర్చుకోవాలిని.

కార్యదర్శి శ్రీ కె. వెం. నృసింహారావు స్వాగతం చెప్పారు.

సభా ప్రారంభమున శ్రీయుతులు ధూళిపాళ రామచంద్రరావు, కలగ వెంకట సుబ్బారావుగార్ల వేద పఠనముతో ప్రారంభమయినది.

అంతకుముందు వ్యాసవాఙ్మయ ప్రదర్శనమును జిల్లా కలెక్టరుగారు తదితర ప్రముఖులు చూచిరి.

వ్యాసమహర్షి వేద విభాగ పద్ధతి, శ్రీ ధూళిపాళ రామచంద్రశాస్త్రి, బ్రహ్మసూత్రములు—శ్రీ పేరి వెంకటేశ్వరశాస్త్రి, మహాభారతము—శ్రీ పర్రి శ్రీరామమూర్తిశాస్త్రి, అష్టాదశ పురాణశాస్త్రము గురించి లొంకి శ్రీనివాసాచార్యులుగార్ల ప్రసంగించిరి.

శ్రీ మావాపగడ శ్రీరాములు వందన సమర్పణతో సభ ముగిసింది. (స్వ.వి.)

** దినఫలం **

నూతన వ్యవహారాలకు ఆగస్టు 2 సోమవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 3 మంగళవారం మంచిది. ప్రయాణాలకు ఆగస్టు 2 సోమవారం తిథి మంచిదికాదు. మధ్యాహ్నం గం. 2—06 వరకు నక్షత్రం మంచిది (వజ్రయోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు (ముద్గరయోగం మంచిదికాదు) 3 మంగళవారం తిథి మంచిది. మధ్యాహ్నం గం. 1—54 వరకు నక్షత్రం మంచిదికాదు. (ద్వాంక్షయోగం మంచిదికాదు) తరువాత సాహస్రం (ధ్వజయోగం మంచిది) వర్జ్యమును దుర్ముహూర్తమును గమనించవలెను

2 8-1965 సోమవారం

శక సం 1887 శాలివాహనం 11

మేషం

వృత్తి వ్యాపారాల్లో కొన్ని వ్యవహారాలు మీ అదుపు తప్పి మీరు వూహించని పరిణామాలకు గురికాగల సూచనలు ఉన్నాయి. బంధువుల వ్యవహారాల్లో మీరు యింత శ్రమపడి కృషి చేసినా మాట దక్కక పోవచ్చును. ఆరోగ్యం బాగా ఉంటుంది. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో మీకు కొంత మంది ప్రముఖ వ్యక్తుల సహకారం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీకు మున్ముందు ఉపయోగించగల మార్పులు వస్తాయి. రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో అదాయంకంటే హుదాపుడే అధికంగా ఉంటుంది. ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉన్నా, ఇతరుల నిమిత్తం ప్రజు పొందవలసివస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల బలం పెరుగుతుంది. పునర్వసూ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

మీరు వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు ప్రారంభించిన వ్యవహారాలను ఇప్పుడు పూర్తి చేయగలరు. వృత్తిలో పాటివారితో దేర్పడిన పోటీ తగ్గడం వలన మానసికంగా విశ్రాంతి లభిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

కొన్ని వ్యవహారాల్లో మీ అంచనాను మించిన వ్యయం జరిగినా, తగిన ప్రతిఫలం లభించడం వలన ఈ దినం సంతృప్తికరంగానే ఉంటుంది. వృత్తిలో మీరు ఇదివరకు ప్రయత్నం చేసిన వ్యవహారాలు ఇప్పుడు సానుకూల పడతాయి. మఘా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కన్య

వృత్తి వ్యాపారాల్లో ఇంతవరకు అనిశ్చితంగా ఉండిపోయిన వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కాగల సూచనలు ఉన్నాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సత్ఫల సాంగత్యం లభిస్తుంది. హస్త నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు మీ వల్ల ఉపకారం పొందిన వ్యక్తులే ఇప్పుడు మీ యెడల వ్యతిరేకంగా ప్రవర్తిస్తారు. సాంఘిక కార్యక్రమాల్లో మాట పట్టింపులకు దిగడం మంచిదికాదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. విశాఖ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. సహచరులతో కూడిన వ్యవహారాలు కూడా ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతానవాళికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. జ్యేష్ఠ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి గాని భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో కొంతవరకు శ్రమమీద అనుకూలత లభిస్తుంది. సంఘ సేవికులకు మంచి సమయం. మూల నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మకరం

ప్రస్తుతపు వ్యవహారాలు బాగానే ఉన్నా వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో చికాకులు తేల్చడం వలన ఈ దినం అంత సంతృప్తికరంగా ఉండదు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. శ్రవణ నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

కుంభం

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలి వేయడం మంచిది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత అభరు వరకు నిలవదు కాబట్టి వృత్తి వ్యాపారాల్లో సామాన్యమైన ఫలితంతో సంతృప్తిపొందడం మంచిది. విలువైన వస్తువులు కొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మహేష్

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, జూలై 23: శ్రీ ఎ. ఆదిశేషయ్య(ఐ. ఎ. ఎస్.)స్థానే విద్యకోసం విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన శ్రీ టి. ఎల్. శంకర్ (ఐ. ఎ. ఎస్) ను మరల పరిశ్రమల శాఖలో ప్రభుత్వ ఉపకార్యదర్శిగా నియమించారు. పరిశ్రమల శాఖలో ప్రభుత్వ ఉపకార్యదర్శి గా నిర్వహ

కమ్యూనిస్టుపార్టీలో వర్గాలతగ్గులుకు ప్రసక్తి

ప్రస్తుతం ఏ ప్రయత్నాలు జరగటంలేదని శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ వెల్లడి

హైదరాబాద్, జులై 31:

భారత కమ్యూనిస్టుపార్టీలోని రెండు వర్గాలను సన్నిహితం చేసే ప్రతిపాదనలను వేటినీ ప్రస్తుతం పరిశీలించడం లేదని అతివాద కమ్యూనిస్టుపార్టి నాయకుడు శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడి చెప్పారు.

ఆహారం, ధరలులాంటి ముఖ్య సమస్యలపైన మాత్రంపైన అవగాహన కలిగి ఉండటానికి వీలుగా అతివాద పక్షాలన్నింటినీ సన్నిహితంచేసే ప్రయత్నాలు మాత్రమే జరుగుతున్నాయని శ్రీ నంబూద్రిపాద్ పత్రికా సమావేశములో తెలియజేశారు. కేరళలోని రాష్ట్రపతి పాలనమీద పార్టీ [illegible] తూ, ఈ పాలన విషయంలో [illegible] మాదాన్ని రానున్న ఎన్నికలలో నిర్ణయం జరుగుతుందని ఆయన అన్నారు.

కేరళ ఎన్నికలలో కేరళ గవర్నరు శ్రీ ఎ. చెల్లప్పన్ పోటీచేసే పక్షంలో ఆయనకు ఎక్కువ వోట్లు రాగలవని దేశీయాంగమంత్రి శ్రీ నందా చెప్పిన విషయాన్నిగూర్చి శ్రీ నంబూద్రిపాద్ ప్రశ్నించగా గత ఎన్నికలలో కమ్యూనిస్టులకు తక్కువ శాతం వోట్లు లభిస్తాయని పత్రికలవారు (కేరళ వెలుపలివారు) శాస్త్రం చెప్పారని అయితే అది అబద్ధమైందని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

మళ్ళీ ఎన్నికలలో శ్రీ వి.కె. కృష్ణమేనన్‌ను పోటీ చేయవలసివదిగా అడుగుతున్నారని వస్తున్నవార్తను గురించి ప్రశ్నించగా, ఆయన పోటీచేసినందువల్ల కాంగ్రెసుకు ప్రయోజనం కలగదని ఆయన అన్నారు.

వియత్నాంలో శాంతిని సాధించేందుకు కొన్ని టిటోలు చేస్తున్న ప్రయత్నాలు గురించి ప్రశ్నించగా, డాక్టర్ హోచిమిన్ ప్రతిపాదించిన నాలుగు ప్రతిపాదనలను తన పార్టీ పూర్తిగా అంగీకరించిందని, ఈ ప్రతిపాదనల పరిధిలోనే ఎటువంటి ప్రయత్నాలు జరిగినా వాటిని హర్షిస్తామని ఆయన అన్నారు.

శ్రీ మందరయ్యను కలుసుకునే నిమిత్తం శ్రీ నంబూద్రిపాద్ ఇక్కడికి గురువారము నాడు వచ్చారు. శ్రీ మందరయ్య పరిస్థితి ఇంకా ఆందోళనకరంగా ఉందని, వైద్య బృందం నేడు ఒక నివేదికను సమర్పించవచ్చునని ఆయన అన్నారు. శ్రీ మందరయ్యకు ఆపరేషన్‌కూడా జరగవలసి రావచ్చునని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

శ్రీ మందరయ్య చికిత్స విషయమై తాను శ్రీమతి ఆగస్టు 3వ వెళ్లి శ్రీ నందాను, శ్రీ శాస్త్రిని కలుసుకుంటానని శ్రీ నంబూద్రిపాద్ వెల్లడించారు. శ్రీ నంబూద్రిపాద్ ఈ సాయంత్రం వెల్లూరుకు బయలుదేరి వెళ్ళారు.

శ్రీ మందరయ్యకు ఆపరేషన్ చేయాలని వైద్యులు సిఫారసు చేసినట్లయితే ఆపరేషన్ భారతదేశములో జరుగుతుందా లేక మాస్కోలో జరుగుతుందా అని ప్రశ్నించగా, చికిత్స పొందుతుండే వ్యక్తి ఖైదీగా ఉన్నప్పుడు, ఈ విషయం వైద్యులు, ప్రభుత్వం మధ్య నిర్ణయం కావాలని, శ్రీ మందరయ్యకు ఆపరేషన్ నిమిత్తం మాస్కోకు పంపేందుకు తమ పార్టీ సంకోచించదని శ్రీ నంబూద్రిపాద్ వెల్లడించారు.

—:o:—

వచ్చేయేడుకోసిగిన్ భారత్ పర్యటన

న్యూఢిల్లీ, జులై 31—సోవియెట్ ప్రధాని కోసిగిన్ వచ్చే సంవత్సరారంభంలో భారత్ పర్యటనకు రావడం సంభవమని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారత ప్రధాని శ్రీ శాస్త్రి ఇటీవల తమ సోవియెట్ పర్యటన సందర్భంలో శ్రీకోసిగిన్‌ను ఆహ్వానించారు. మాస్కోలోని భారత రాయబారి శ్రీటి.ఎన్.కౌల్ సంప్రదింపులకు త్వరలో ఇక్కడికి రానున్నారు. ఆ సందర్భంలోనే సోవియెట్ ప్రధాని భారత పర్యటన కార్యక్రమం గురించి చర్చలు జరుగుతాయి.

భారత్ పర్యటనకై బయలుదేరే సందర్భంలోనే శ్రీ కోసిగిన్ పరిస్థితి కొన్ని ఆసియా, మధ్య ప్రాచ్య రాజ్యాల పర్యటనకు కూడా కార్యక్రమం ఏర్పరుచుకోవడం సంభవం.

సైనిక, అర్థిక సహాయం రీత్యా మాస్కో, ఢిల్లీ సంబంధాల దృష్ట్యా శ్రీ కోసిగిన్ భారత పర్యటనకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. (పి.టి.ఐ)

—:o:—

చైనాతో కెన్యా దౌత్య సంబంధాలు

తక్షణమే రాయబారులను పంపుటలో తీర్మానం ప్రతిపాదన

నైరోబి, జులై 31: 48 గంటలలోగా చైనాతో దౌత్య సంబంధాలు ఏర్పరచుకోవాలని కెన్యా పార్లమెంటులో సభ్యులొకరు తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కెన్యాలోని [illegible] కూడా అ వ్యవహారాన్ని పరిశీలించేయాలని కూడా అ సభ్యుడు కోరారు.

ఈ తీర్మానం పై చర్చించడానికి పార్లమెంటు [illegible] కాని [illegible] అయితే [illegible] వాయిదా వేశారు.

టోక్యో సభలో చైనాకు భారత ప్రతినిధి మద్దతు

టోక్యో, జులై 30 : ఇక్కడ జరుగుతున్న అణ్వస్త్ర వ్యతిరేక ప్రపంచ సదస్సులో, భారత ప్రతినిధివర్గ నాయకుడు రష్యాకు వ్యతిరేకంగా చైనా అనుసరిస్తున్న సైద్ధాంతిక ధోరణిని సమర్థించారు.

చైనా అనుకూల జపాన్ కమ్యూనిస్టు పార్టీ యాజమాన్యంలో జరుగుతున్న ఈ మహాసభకు 150 మంది వివిధ దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. భారత ప్రతినిధి శ్రీ సౌహన్‌సింగ్‌సాంధు ప్రసంగిస్తూ తదితరులవలెనే తాను కూడా చైనా అనుకూల ధోరణినే అనుసరించారు. ఆయన యిలా అన్నారు:—

సామ్రాజ్యవాదులు దాసోహమనడంద్వారా మాత్రమే శాంతిసాధన సాధ్యమనే ధోరణి నేడు శాంతి ఉద్యమానికి ఏర్పడిన తీవ్ర ప్రమాదాలలో ముఖ్యమైనది.

అమెరికా శాంతినే కాంక్షిస్తున్నట్లు మనం విశ్వసించాలని విచ్చిన్నకులు కోరుతున్నారు. వియత్నాం, డొమినికాలలో అమెరికా చర్యలు వారి శాంతికాంక్షనే చాటుతున్నవా ? లేదు.

సామ్రాజ్యవాద దురాక్రమణ దారులతో సహజీవనం గురించి, మానవాళి కంటకులకు శత్రువైనవారితో సహకరించడం గురించి మాట్లాడేవారు తమ దేశాలకు శత్రువులే కాక, సామ్రాజ్యవాదులకు కీలుబొమ్మలు.

మాస్కోలో కుదుర్చుకొన్న అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందం శాంతి ఉద్యమానికి హానికలిగించింది. శాంతికాముక దేశాలు స్వీయరక్షణకు అణ్వస్త్రాలు తయారు చేసుకొనే అవకాశం లేకుండా చేసింది.

—:o:—

కార్యాలయంపై దాడి

వాషింగ్టన్, జులై 31—సుమత్రాద్వీపంలోని మెడాన్ పట్టణంలో ఉన్న అమెరికన్ సమాచార కార్యాలయంపై వెయ్యిమంది ఇండోనీషియన్ ప్రదర్శకులు దాడి జరిపి ధ్వంసం చేశారు.

యుగోస్లావ్ ప్రభుత్వ మంత్రులతో సంప్రదింపులు జరుపుతున్న భారత ప్రధాని శ్రీ శాస్త్రి (యు. పి. ఐ.)

పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంకు వడ్డీరేటు హెచ్చింపు

రాష్ట్రమంత్రుల సంఘం సిఫారసు

బొంబాయి, ఆగస్టు 1 — పోస్టాఫీస్ సేవింగ్ బ్యాంకు పద్దులకు, క్యుములేటివ్ టైమ్ డిపాజిట్లకు వడ్డీలో గం లేదాను తొలగించి, రెంటికీ ఒకే విధంగా 4.3 శాతం వడ్డీ రేటు యివ్వాలని చిన్న మొత్తముల పొదుపు శాఖ రాష్ట్ర మంత్రుల సంఘం సిఫారుచేసింది.

5 ఏళ్ల క్యుములేటివ్ టైమ్ డిపాజిట్లకు 4.3 శాతం, 10, 15 ఏళ్ల డిపాజిట్లకు దాని కనుగుణంగా హెచ్చింపు రేటును ఇవ్వాలని కూడా వీరు సిఫార్సు చేశారు. ఈ సంఘం జరిపిన మొదటి సమావేశం యిదే.

ఈ సమావేశానికి మహారాష్ట్ర చిన్న మొత్తాల పొదుపు శాఖ మంత్రి శ్రీ హోమీ జె. హెచ్. తలేయర్‌ఖాన్ అధ్యక్షత వహించారు. ఈ శాఖలకు సంబంధించిన మంత్రులు డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య(ఆంధ్ర), శ్రీమతి పుర్బాభీ ముఖోపాధ్యాయ (పశ్చిమ బెంగాల్), కేంద్ర జాతీయ పొదుపు సలహా సంఘ సభ్యుడు శ్రీ ఎం. ఎల్. ఖైతాన్, జాతీయ పొదుపు సంఘానికి చెందిన శ్రీ ఎస్. వి. నాయుడు (కన్వీనర్), రైల్వే శాఖ, హిందూస్థాన్ స్టీల్, పారిశ్రామిక వేత్తల ప్రతినిధులు హాజరయ్యారు.

జీతాల పొదుపు పథకం క్రింద తమ జీతాలలో కొంత భాగాన్ని మినహాయించడానికి ఉద్యోగస్తులు అంగీకరించే పక్షంలో, ఈ మొత్తాలను తగ్గించి డిపాజిట్ చేయాలని యజమానులను ఆదేశించాలని ఈ సమావేశం నిశ్చయించినట్లు కూడా సభాధ్యక్షుడు తెలిపారు.

గ్రీకు సంక్షోభంలో నూతన పరిణామం

ఏథెన్స్, ఆగస్టు 1 : పదిహేను రోజుల క్రితమే అధికారంలోనికి వచ్చిన శ్రీ జార్జి అవనాసియాడిస్‌నోవాస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదీ లేనిదీ తేల్చే సమస్యను రాజ్యాంగ నిపుణులకు నివేదించడంతో గ్రీకులో సంభవించిన రాజకీయ సంక్షోభం కొత్త దశకు చేరుకున్నది.

గ్రీకురాజు కాన్‌స్టాంటిన్ శ్రీ పపాంద్రియోను ప్రధాని పదవినుంచి తొలగించిన తర్వాత ప్రధానిగా నియమితులైన శ్రీ నోవాస్ మాత్రం తన ప్రభుత్వం ఇంకా అధికారంలోనే ఉన్నదని వాదిస్తున్నారు. అయితే కొత్త ప్రభుత్వం పతనమైనదన్న పార్లమెంట్ తాత్కాలిక సభాపతి అభిప్రాయాన్ని శ్రీ పపాంద్రియో, ఆయన అనుచరులు బలపరుస్తున్నారు.

మొన్న రాత్రి జరిగిన పార్లమెంట్ అత్యవసర సమావేశాన్ని శ్రీ పపాంద్రియో అనుచరులు బహిష్కరించారు. ఈ సమావేశంలో శ్రీ నోవాస్ తన ప్రభుత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటించవలసినదిగా పార్లమెంట్‌ను కోరవలసి ఉంది.

అయితే కోరం లేకపోవడంతో చర్చ జరుగలేదు. అంతేకాకుండా పక్షం రోజుల లోపుగా తన మంత్రివర్గం జాబితాను సమర్పించడంలో శ్రీ నోవాస్ విఫలమైనందువల్ల ఆయన ప్రభుత్వం పతనం చెందినట్లే భావించవలసి వస్తుందని తాత్కాలిక సభాపతి శ్రీఇమాన్యుయల్ బాక్లిట్జెస్‌రూలింగు ఇచ్చారు.

దానివల్ల కొత్త ప్రభుత్వం అధికారంలో రావో లేదో నిర్ణయించవలసిందిగా ఇద్దరు రాజ్యాంగ నిపుణులను కాన్‌స్టాంటిన్ రాజు కోరారు.

పార్లమెంటును తిరిగి సోమవారం నాడు సమావేశపర్చడానికి ఉప సభాపతి విన్న రాజులో పంతనాలు జరిపిన అనంతరం అంగీకరించారు.

—:o:—

పాక్‌లో పత్రికలపై నిషేధ ఉపసంహరణ

కరాచీ, జూలై 29: పత్రికా ప్రచురణలో కొన్ని నియమాలను పాటించాలని రావల్పిండిలో పత్రికా సంపాదకులు చేసిన నిర్ణయం దృష్ట్యా పత్రికలపై అమలు జరుపుతున్న నిషేధ రద్దు చేయబడుతుందని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ నిర్ణయం వలన పత్రికలలో ప్రభుత్వానికి ఎంత విశ్వాసం ఉన్నదో తెలుస్తుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. పత్రికల ప్రచురణపై ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సును కూడా రద్దు చేయబడుతుందని ఆయన వివరించారు.

క్రిమిసంహారక మందులు చల్లినందుకు ఛార్జీలు

ఎకరానికి రూపాయి వసూలు : వ్యవసాయ శాఖమంత్రి వెల్లడి

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1—ఆహార ధాన్యాల పైర్లకు విమానాలనుంచి క్రిమిసంహారక ఔషధాలు జల్లేందుకు ఎకరానికినామమాత్రంగా ప్రభుత్వం ఒక రూపాయి ఛార్జీ చేస్తున్నదని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి నిన్న శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ సత్యనారాయణరాజాగారలకు తెలియజేశారు.

తమ విమానాలు అల్పం కానప్పుడు ప్రైవేట్ విమానాలు వినియోగించవచ్చునని, వాటి అద్దెలో మూడింట రెండుపాళ్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని మంత్రి చెప్పారు. ఈ పథకం 1965 జనవరి 27 న తేదీనుంచి 1966 మార్చి ఆఖరువరకు లభిస్తుంది.

మంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ 1964—65 లో గుంటూరు జిల్లాకు 47.274 టన్నుల అమ్మోనియా సల్ఫేట్ ఎరువులు కేటాయించబడినవని చెప్పారు.

సమాచార శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ అధికార పత్రిక "ఆంధ్రప్రదేశ్"ను 1965 మే నెలనుంచి వివిధ భాషలలో ఈ క్రింది సంఖ్యలో ప్రచురిస్తున్నట్లు చెప్పారు : ఇంగ్లీషు 10 వేలు, తెలుగు 70 వేలు, ఉర్దూ 1000, హిందీ, 1,000.

సింగపూర్‌లో అమెరికా కాన్సులేట్ భవనం ప్రేల్చివేతకు యత్నం

సింగపూర్, ఆగస్టు 1 : సింగపూర్‌లోని అమెరికా కాన్సులేట్ భవనాన్ని బాంబుతో ప్రేల్చివేయడానికి గతరాత్రి జరిగిన ప్రయత్నం విఫలమైనదని, బాంబు ప్రేలడానికి 20 నిముషాలు ముందుగానే ప్రేలుడు పదార్థాల నిపుణుడు బాంబు ప్యూజును తీసివేశారని పోలీసులు నేడు వెల్లడించారు.

అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి ఈ వార్తను ధ్రువీకరించడం మినహా ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు.

బాంబు ఎనిమిదిన్నర పోసుల బరువు ఉన్నదని, సింగపూర్ మధ్యలోగల కాన్సులేట్ భవనం గోడకు ఆనించి ఉన్న ఒక స్టైకీల్‌కు తగిలించిన పెట్టెలో బాంబు కనుగొనబడినదని పోలీసులు తెలిపారు. గత రాత్రి ఎనిమిది గంటలు వేళ బాంబు ఉనికి తెలిసింది. అది ఎనిమిదిన్నరకు ప్రేలవలసి ఉంది.

కలకత్తాలో ట్రాంచార్జీల పెంపు

కార్మికుల కరువుభత్యం హెచ్చింపుకే: ప్రభుత్వ ప్రకటన

కలకత్తా, జులై 30 : అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించిన పిమ్మట ట్రాంచార్జీలను సవరించాలని ట్రాంసంస్థ తీసుకొన్న నిర్ణయాన్ని అమలుజరపాలని రవాణా మంత్రి శ్రీ ఎస్. కె. ముఖర్జీ నిర్ణయించారని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నిన్న ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి అమోదించారనికూడ ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఈ చార్జీల సవరణవలన ప్రభుత్వానికి కొంత అదనపు ఆదాయం లభించగలదనీ, అదనపు ఆదాయాన్ని ట్రాంసంస్థల కార్మికుల కరువుభత్యాన్ని పెంచేందుకు వినియోగించటం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ నిత్యానంద కనుంగో

అహమ్మదాబాద్, ఆగస్టు 1 : గుజరాత్ గవర్నరుగా శ్రీ నిత్యానంద కనుంగో నేడిక్కడ ప్రమాణస్వీకారం చేశారు. గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జి.ఎం. షీలత్ ఈయనచేత ప్రమాణం చేయించారు.

గాంధిజీ స్థాపించిన సబర్మతీ ఆశ్రమాన్ని శ్రీ కనుంగో ఈ ఉదయం సందర్శించారు.

—:o:—

కరాచీలో ప్రేలుడు ప్రమాదం

కరాచీ, జులై 29 : ప్రేలుడువలన నిన్న ఒక భవనం కూలిపోయిన కారణంగా మరణించినవారిసంఖ్య ఏడుకు పెరిగింది. శిథిలాల క్రిందవున్న ఒక మృతశరీరాన్ని నిన్న రక్షణ కార్యకర్తలు బయటకు తీశారు.

ఈ భవనంలోవున్న ప్రేలుడు సామగ్రి దుకాణం అధికారులను యిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

భారతవిమానసర్వీసు ప్రయాణాలకు ఆటంకం

బొంబాయి, జులై 31 : ఇండియన్ ఎయిర్‌లైన్సు కాల్పొరేషన్‌కు చెందిన వైమానికులు, ఇంజనీరింగ్ సిబ్బందికూడా "రూలు ప్రకారం పని" మాత్రాన్ని అనుసరించడం వల్ల విమానాల రాక పోకలు నిర్ణీత వేళలకు జరిగే వీలులేక పోయింది. కార్యాల్లో విమానాలతో ఢిల్లీ—మద్రాసులకు నేడు ఇక్కడ నుంచి బయలుదేరడానికి శాంతాక్రుజు విమానాశ్రయానికి వచ్చిన పందలకొంది ప్రయాణికులు కొన్ని గంటలసేపు వేచి ఉండవలసి వచ్చింది. మద్రాసు విమానం ఏడు గంటలు ఆలస్యంగా బయలుదేరింది. ఢిల్లీ సర్వీసును రద్దుచేశారు.

—:o:—

విద్య, వైద్యవసతుల పట్ల ప్రభుత్వ వైఖరి

శాసనసభలో పలువురి సభ్యుల విమర్శ

హైదరాబాద్, జులై 31 : కళాశాలలో ఉద్యోగులకు చెల్లే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని నేడు శాసన సభలో శ్రీ కె. శాంతయ్య (కాం) గవర్నర్ ప్రసంగంపై జరిగిన లెండవ నాటి చర్చలో పాల్గొంటూ విమర్శించారు.

ఖమ్మం జిల్లాలో రాత్రి కళాశాల స్థాపించ వలసినదని చాలా కాలం నుంచి అడుగుతున్నామనీ, ఇంత మటుకు ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోక పోవడం విచారకరమనీ అన్నారు.

విద్యార్థులందరికీ ఒకే రకమైన స్కూల్ డ్రెస్ ఉండాలని నిబంధనలు విధించాలని సూచించారు. హరిజనులు విద్యుద్దీపాలకంటే ఇళ్ల స్థలాలు ముఖ్యమనీ పది మంది గల కుటుంబం ఎన్నో కష్టాలకు గురి అవడం సంభవిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వంవారే హాస్టళ్లు నిర్మిస్తామని ఇంతమటుకేమీ చేయలేదనీ, ఇది గుర్తించి వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఇనాం భూములకు పట్టాలను ఇచ్చేప్పుడు స్వంతదారులకే ఈ పట్టాలను ఇవ్వాలని ఆయన కోరారు.

శ్రీ పి. సిద్దయ్యనాయుడు (కాం) వైద్య సౌకర్యాలు బాగా ఉండాలంటే ప్రతి తాలూకా కేంద్రంలోనూ ఆసుపత్రులలో పడకల సంఖ్య పెంచడం అత్యవసరమనీ చెప్పారు. 'లోకల్‌ఫండ్ ఆసుపత్రులను' ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని తన ఆధ్వర్యానే వాటిని నడపాలని ఆయన కోరారు.

శ్రీ పి. కోటేశ్వరరావు (కమ్యూ) దుకాణాలలో బియ్యం లభించడం లేదనీ, ఆహార విషయం పరిశీలించేందుకు వేసిన సలహా సంఘాలలో జిల్లా కలెక్టర్లు, సబ్—కలెక్టర్లు ఏవో సాకులు చెబుతున్నారనే గాని పరిస్థితిని మెరుగు చేయడం లేదనీ, ఆరోపించారు.

ఎరువులు చీకటి బజారులో అధిక ధరలకు లభిస్తున్నాయి గాని, చౌకగా సరఫరా జరగడం లేదనీ, పల్ల బజారు వ్యాపారస్తులను ప్రభుత్వం సమర్థించి, సహాయపడుతున్నట్లు కనిపిస్తున్నదనీ, అలా అయితే ఒక ప్రత్యేక పోర్టు పోలియా ఏర్పాటు చేసి, వారికి కూడా ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందా అనీ ప్రశ్నించారు.

శ్రీ టి. సన్యాసినాయుడు (కాం) ఉక్కు కర్మాగారం కూడా పస్తోంది గనుక విశాఖపట్టణం అభివృద్ధికి ఒక 'మాస్టర్ ప్లాన్'ను రూపొందించి అమలు చేయాలని సూచించారు. సంవత్సరానికి మూడవ వంతు కాలానికి మాత్రమే అక్కడ ఆహార ధాన్యాలు సరిపోతాయనీ, మిగతా కాలంలో ఏమి చేయాలన్నది ప్రభుత్వం గమనించాలని అన్నారు.

శ్రీ వై. సన్యాసినాయుడు, గుంటకిర్లు, వాల్తేరు డివిజన్లను కొత్త రైల్వే మండలంలో కలిపేందుకు కృషి చేయాలన్నారు. గోదావరి నీటిని మళ్లిస్తే విశాఖపట్నం, తూర్పు గోదావరిలో నెరసు ప్రాంతాలలో పంటలను ఉపయోగ పడుతుందనీ, విశాఖపట్నానికి త్రిమ్మరు సేలాయింపు చేసేప్పుడు ఆ చుట్టూరా ఉన్న పల్లె ప్రాంతాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

శ్రీ అప్పలనాయుడు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం విషయంలో తృప్తి పొంది వూరికే కూర్చుంటే ప్రమాదమని హెచ్చరించారు. ప్రతి గ్రామంలోనూ ప్రాథమిక స్కూళ్లలో 'సెకండరీ గ్రేడ్' ఉపాధ్యాయులు ఇంగ్లీషులో బాగా పండిత్యం గల వారిని నియమించాలని కోరారు.

జిల్లాల మధ్య ఆహార ధాన్యాల రవాణాను నిషేధించినందున శ్రీకాకుళం నుంచి ఆహార ధాన్యాలు విరివిగా రావడం లేదనీ, అందువలన శ్రీకాకుళం నుంచి తూర్పు గోదావరి నుంచి అధికంగా సరఫరా జరిగేందుకు గట్టి చర్యలు తీసుకోవాలనీ, విశాఖపట్నానికి కేటాయించిన 5,000 టన్నుల బియ్యం సరిపోవు గనుక అదనంగా పదివేల టన్నులు సరఫరా చేయడం అవసరమని ఆయన చెప్పారు.

శ్రీ వైనేని లక్ష్మణస్వామి రైతులకు ఎరువులు చౌకగాను, అధికంగాను లభించేందుకు పల్లెలలో డిపోలు పెట్టాలనీ, నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు గట్టి చర్యలు తీసుకొని, వ్యవసాయ కూలీలు భూస్వాములు, రైతులు పద్ద నుంచి తమ కష్టానికి ఫలితాన్ని రాబట్టుకునేందుకు, రక్షణను కల్పిస్తూ ఒక చట్టాన్ని తేవాలని, సూచించారు.

శ్రీ ఎ. వాసుదేవరావు నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద భూములను స్వాధీనపరుచుకునే సందర్భంలో భూములను వదులుకొనే వారికి మార్కెట్‌లో ఉన్న ధర భూమికి కట్టి ఇవ్వాలని వ్యవసాయ కూలీలకు కాంట్రాక్టు పద్ధతి రద్దు చేసి జీతాలు ఇచ్చే విధానం ఏర్పరచాలనీ, గ్రామాధికారుల కోర్కెలను సరిగా పరిరక్షించక పోతే రెవిన్యూ బోర్డును, రెవెన్యూ ఎస్కూళ్లను కూడా రద్దు చేయవలసిన ప్రమాదం ఏర్పడుతుందనీ అన్నారు.

ఆయిల్ ఇంజన్లు, కిరసనాయిలు లేక పని చేయడం ఆగిపోయాయని ఆయన చెప్పారు. ఈ కారణంగా మానె శుద్ధి కర్మాగారాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ, ప్రభుత్వ పరిపాలనలో జాగును నిర్మూలించాలనీ, పరిపాలనా సంస్కరణల సంఘం సరి అయిన సంస్కరణలు సూచించాలనీ కోరారు.

శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ ముస్లిం వాక్ఫ్‌బోర్డు వ్యవహారాలను అనికీ జేయడానికి నియమించిన సంఘం తన నివేదికను ముఖ్యమంత్రికి అంద జేసినట్లు, అందులో వాక్ఫ్ బోర్డును పునర్వ్యవస్థీకరించాలని సూచించినట్లు కూడా తెలుస్తున్నదనీ, దానిని వెంటనే శాసన సభకు అందజేయాలనీ అన్నారు.

శ్రీ వై. సన్యాసినాయుడు, గుంటకిర్లు, వాల్తేరు డివిజన్లను కొత్త రైల్వే మండలంలో కలిపేందుకు కృషి చేయాలన్నారు. గోదావరి నీటిని మళ్లిస్తే విశాఖపట్నం, తూర్పు గోదావరిలో నెరసు ప్రాంతాలలో పంటలను ఉపయోగ పడుతుందనీ, విశాఖపట్నానికి త్రిమ్మరు సేలాయింపు చేసేప్పుడు ఆ చుట్టూరా ఉన్న పల్లె ప్రాంతాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

దేశంలో 20 వేల ట్రాక్టర్లు మూలపడిన స్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 1 :

దేశంలోని 40 వేల ట్రాక్టర్లలో 20 వేల ట్రాక్టర్లు విడి భాగాలు, మరమ్మత్తు సౌకర్యాలు లేక మూలపడివున్నాయి. అధికాహారోత్పత్తి సాధనకు, వ్యవసాయంలో ట్రాక్టర్లు ప్రముఖ పాత్ర వహిస్తున్న దృష్ట్యా, వాటి మరమ్మత్తులు జరగనందున ఉత్పత్తి దిగజారగలదని భయపడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ట్రాక్టర్ యజమానుల (వ్యవసాయదారుల) సంఘంవారు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డికి ఇక్కడ ఒక విజ్ఞాపనపత్రం సమర్పిస్తూ ఈ అభిప్రాయాలు వ్యక్తపరిచారు.

వ్యవసాయ దారులను ప్రోత్సహించడానికి శీఘ్రంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లయితే, వారు అధికాహారోత్పత్తికి తోడ్పడగలరని ట్రాక్టర్ యజమానుల సంఘం ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసింది.

ట్రాక్టర్ల యజమానుల సంఘంవారు తమ విజ్ఞాపన పత్రంలో ఇలా పేర్కొన్నారు : "ఇటీవల ఆంధ్రప్రదేశ్ మోటార్ వాహనాల చట్టం, పర్మిట్ పద్ధతి ప్రవేశపెట్టడం వల్ల యజమానులకు అవకాశం యివ్వకుండా ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుంటున్నారు. వస్తువులను తీసుకు వెళ్లే వాహనాలతో సమాంతరంగా అక్రమంగా వస్తులు వసూలు చేస్తున్నందున, వ్యవసాయదారులు తీవ్రమైన యిబ్బందులకు గురి అవుతున్నారు. వ్యవసాయ పనులలో, ట్రాక్టర్ల విడుదల కోసం రైతులు పోలీసు స్టేషన్‌లలో పడి కాపులు కాయవలసి వస్తోంది. నిరంకుశంగా నిర్ణయించిన వన్నును అక్కడికక్కడ చెల్లిస్తేనేగాని ట్రాక్టర్లను విడుదల చేయడంలేదు. అక్రమ విధింపు వస్తుల సేకరణ నుంచి వారిని రక్షించే పద్ధతి లేదు. "వ్యవసాయ పనులకు వినియోగించే ట్రాక్టర్లను వస్తు నిమగ్నీయింపునకు చట్టంలో వీలు వున్నప్పటికీ, రవాణా అధికారు చట్టానికి వక్రభాష్యం చెప్పి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

"ట్రాక్టర్లను 15 మైళ్ల పరిధిలోనే వాడుకోవాలనే ఆంక్షవల్ల పలుచోట్ల భూములున్న ట్రాక్టర్ యజమానులకు యిబ్బంది కలుగుతున్నది. ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్‌ను వ్యవసాయ పనులకు, ఏ ప్రదేశంలో తమ భూములున్నా వినియోగించుకోడానికి అవకాశం యివ్వాలి. వారు ఉత్పత్తి చేసిన వస్తువులనుఎంతదూరంలో మార్కెట్‌కు అయినా తీసుకువెళ్లు అవకాశం యివ్వాలి.

"వస్తువులను తీసుకువెళ్లు వాహనాలవలె ట్రాక్టర్లను కూడా ప్రైవేట్ వస్తువులు తీసుకు వెళ్లేందుకు పర్మిట్ పద్ధతి, ఫిటినెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఒత్తిడి చేయడంవల్ల వ్యవసాయదారులు యిబ్బందులకు లోనవుతున్నారు."

కావున ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోకుండా వుండేందుకు, 15—మైళ్ల ఆంక్ష తొలగించేందుకు, పర్మిట్ పద్ధతి, ఫిటినెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఒత్తిడి చేయడంవల్ల వ్యవసాయదారులు యిబ్బందులకు లోనవుతున్నారు.

కావున ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోకుండా వుండేందుకు, 15—మైళ్ల ఆంక్ష తొలగించేందుకు, పర్మిట్ పద్ధతి, ఫిటినెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఒత్తిడి చేయడంవల్ల వ్యవసాయదారులు యిబ్బందులకు లోనవుతున్నారు."

కావున ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోకుండా వుండేందుకు, 15—మైళ్ల ఆంక్ష తొలగించేందుకు, పర్మిట్ పద్ధతి, ఫిటినెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఒత్తిడి చేయడంవల్ల వ్యవసాయదారులు యిబ్బందులకు లోనవుతున్నారు.

నిర్ణయాల ప్రకటనలో సభాధిక్కారణ

శ్రీ వావిలాల విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1 : బుణాల సేకరణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలు మొన్న జరిగిన ఒక సమావేశంలో మొదట ప్రకటించినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) నిన్న శాసనసభలో సభాపతి దృష్టికి తీసుకువచ్చారు.

శాసనసభ సమావేశం జరుగుతుండగా ప్రభుత్వం బయట ఎటువంటి ప్రకటనలు చేయరాదని సభాపతి ఇచ్చిన రూలింగ్‌కు ప్రభుత్వ చర్య విరుద్ధమని శ్రీ వావిలా

క్రీడారంగం

దక్షిణ భారత బాడ్మింటన్ పోటీలు

ఆగస్టు 12 నుంచి

హైదరాబాద్, ఆగస్టు 1 దశాబ్దాల దక్షిణ భారత బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఆగస్టు 12వ తేదీ నుంచి హైదరాబాద్ లో జరుగుతాయని నిన్న ప్రకటించారు

అక్టోబర్‌లో లక్నోలో జరుగనున్న ఆసియా బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొనే భారతీయ జట్టులోని ఆటగాండ్రను ఎన్నిక చేయడానికి, హైదరాబాద్ పోటీలను భారత బాడ్మింటన్ సంఘంవారు సెలెక్షన్ పోటీలుగా పరిగణించగలరు. ప్రతిభ ప్రాతిపదికగా ఆటగాండ్రను ఎన్నిక చేయడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ బాడ్మింటన్ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ అహ్మద్ హుస్సేన్ తెలియజేశారు.

దక్షిణ భారత ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొనడానికి ఇంతవరకు ఈక్రిందివారు తమ పేర్లను యిచ్చారు.

పురుషులు—సురేష్ గోయల్, దివూ ఘోష్, ఎస్. ఎస్. నాటేకర్, ఎ. రాంకన్, విక్రమ్ భట్, ఎ. ఐ. షేక్, ఎ. ఎస్. దివాన్ హోమ్‌వార్వా, దినేష్ ఖన్నా సతీష్ భాటియా, సి. డి. దేవరన్, ఆర్. పెరీరా, ఎస్. దేవ్, మహిళలు—మీనాక్షి, సరోజిని ఆప్టే, మనీష్ ఆప్టే, దమయంతి సుబేదార్.

మద్రాసు ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, ఆగస్టు 1—ఎం. ఎస్. ఎ షీల్డు ఫుట్‌బాల్ పోటీలో మద్రాసు రెజిమెంటల్ సెంటర్ (వెల్లింగ్టన్) జట్టు, స్టేట్ బ్యాంకి (మద్రాసు) జట్టు నిన్న రెండవ రవుండ్‌లో చెరి ఒక గోలును చేశాయి.

అంతకు ముందు సి. ఐ. ఎల్. బెంగుళూరు (గత ఏడాది రన్నర్స్) జట్టు టి. నగర్ ఫుట్‌బాల్ జట్టును 4—0 గోలులో ఆవలీలగా ఓడించారు.

'ఈతలో భారతీయుల ప్రావీణ్యం పెరగాలి'

బొంబాయి, ఆగస్టు 1—భారతీయ ఈతగాండ్రు ప్రపంచప్రమాణాలకు చేరుకోవాలంటే జట్టుపరి ఎంతో అభ్యాసం చేయవలసి వున్నదని కాలిఫోర్నియాకు చెందిన డాక్టర్ రాబర్ట్ హోహ్నర్ నిన్న ఇక్కడ చెప్పారు. శ్రీహోహ్నర్ ఈదడంలో శిక్షణ నిస్తారు.

నెహ్రూ స్మారక హాకీ పోటీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1—ద్వితీయ అఖిల భారత జవహర్‌లాల్ నెహ్రూ స్మారక హాకీ పోటీలు నవంబర్ 20 వ తేదీనుంచి డిసెంబర్ అయిదవ తేదీవరకు ఇక్కడ జరుగుతాయి.

ఈనెల 21 వ తేదీ ఎత్తైన్‌లో జరిగిన ప్రభుత్వ [illegible] ఇంజనీరింగ్ విద్యార్థి సాటిరయాన పెట్రోయింస్ (25) అంత్యక్రియల ఊరేగింపులో లక్షకు పైగా జనం పాల్గొన్నారు (యు. పి. ఐ)

టిబెట్టు చైనీయుల తరలింపు

తమ అదుపు బలపరచుకోడానికి పెకింగ్ పథకం

తైపే, జులై 31 : పదిలక్షల మంది చైనీయులను, టిబెట్టు నుంచి అక్కడి తమ అదుపును పటిష్టం చేసుకోవాలని, చైనా ఎత్తుకు వేస్తున్నదని, స్థానిక పరిశోధనా శాఖాధికారులు నేడు చెప్పారు.

పెకింగ్‌నుంచి అందిన విశ్వసనీయమైన వార్తల ఆధారంగా ఈ విషయం వెల్లడించారు.

టిబెట్టులో చైనీయులను ప్రతిఘటిస్తున్నవారిలో సగంమందిని ఇతర ప్రాంతాలకు తరలించి, ఆ స్థానాల్లో చైనీయులను ప్రవేశపెట్టకపోతే, టిబెట్టు కొట్లాటలు ఆగవన్న 'మావోసేటుంగ్ నమ్మకం' ఆధారంగా పై పథకం రూపొందించబడుతున్నది.

పునరావాసానికి ప్రారంభంగా, సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి పునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనవలసినదిగా చైనా యువకులను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తున్నది.

చైనా కమ్యూనిస్టులు ఇంతవరకు లక్ష మందికిపైగా చైనీయులను టిబెట్టు నుంచి పట్టుకూడా తెలుస్తున్నది.

అధికాహారోత్పత్తి పథకాల అమలులో ఎన్.సి.సి.తోడ్పాటు

పూనా, జులై 31—ఎన్. సి. సి. శిబిరాల నిర్వహణ సమయంలో, కాడెట్స్ ఆహార ధాన్యాల అధికోత్పత్తి పథకాల అమలుకు స్వచ్ఛందంగా తోడ్పడగలరని ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ చెప్పారు. దేశంలో మొత్తం ఆరు లక్షల మంది ఎన్. సి. సి. కాడెట్స్ ఉన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా క్షుద్బాధ నివారణ కార్యమాన్ని ప్రపంచ ఆహార సంస్థ ప్రారంభించిందనీ, భారతీయ యువకుల నిమిత్తం కేంద్ర వ్యవసాయ శాఖ పథకాలను రూపొందించిందనీ, అధికోత్పత్తి పథకాలను అమలు చేసేందుకు అన్ని రాష్ట్రాలలోను సంఘాలు ఏర్పాటు కాగలవని ఆయన అన్నారు.

ఎన్. సి. సి. కాడెట్స్ సైనిక శిక్షణ పొందడంతోపాటు దేశం ఎదుర్కొంటున్న ఆహార సమస్య పరిష్కారానికి కూడ తోడ్పడగలరనీ, దేశంలో యువకులు అధికంగా ఉన్న సంస్థ ఎన్. సి. సి. యేనని అన్నారు. వీరు మైనర్ భరిశేషన్, చేపల పెంపకం ముఖ్యమైన పథకాలను అమలు చేయడానికి స్వచ్ఛందంగా తోడ్పడతారన్నారు.

ఢిల్లీవద్ద మొహిద్దీన్ పూర్‌లో గల వ్యవసాయ కళాశాలలో ఎన్. సి. సి. కాడెట్స్ మొదటి పథకాన్ని అమలు చేస్తారు. ఈ కళాశాలకు అనుబంధంగా ఉన్న 15 ఎకరాల స్థలంలో సాంద్ర వ్యవసాయం చేయడం, చేపల పెంపకానికి మడుగు త్రవ్వడం వీరు చేస్తారు. ఈ పథకానికి రేపు లాంఛనంగా ప్రారంభోత్సవం జరుగుతుంది.

ఆఫ్రికాలో సమైక్య సాధన కృషి

నైజీరియా హైకమిషనర్ విశదీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1—వివిధ ఆఫ్రికన్ రాజ్యాల వారుమల ఆఫ్రికా సమైక్యాన్ని సాధించడం కోసం గల కృషి పరస్పరాలుగా తీవ్రమైన కృషి చేస్తోందని భారత దేశంలోని నైజీరియా హైకమిషనర్ శ్రీ అడేబోలే ఎ. హార్డ్‌స్టాఫ్ నిన్న ఇక్కడ చెప్పారు.

భారతీయ అంతర్జాతీయ వ్యవహారాల కేంద్రంలో "ఆఫ్రికా సమైక్యంపై" శ్రీ హార్డ్‌స్టాఫ్ ప్రసంగిస్తూ 1957 తర్వాత ఆఫ్రికాలో పెక్కు స్వతంత్ర రాజ్యాలు ఏర్పరచడంతో, ఆఫ్రికన్ సమైక్యాన్ని సాధించాలన్న ఆకాంక్ష పెరిగిందనీ, 1963 లో అడిస్ అబాబాలో జరిగిన ఆఫ్రికన్ రాజ్యాల అధినాయకుల సమావేశంలో ఒక సమైక్య సాధన సంస్థను ఏర్పాటు చేయడం ఈ కృషికి నాంది అయిందనీ తెలిపారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Radha Krishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada 3 Editor S Sambhu Prasad Phone. Vijayawada 2667, 660.

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు

పెంపుదల త్వరలో ప్రభుత్వ నిర్ణయం: శాసనమండలిలో రెవిన్యూమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 1 :

ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు 55 నుంచి 58 ఏండ్లకు పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందాయని, ఆ విషయం పరిశీలింపబడుతున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి నిన్న రాష్ట్ర శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు

శ్రీ ఎ. సీతారామరెడ్డి అడిగిన ప్రశ్నకు రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి తరఫున సమాధానమిచ్చారు. శ్రీ జి. బ్రహ్మయ్య అధ్యక్షస్థానంలో ఉన్నారు.

అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు ఇప్పుడు 55 సంవత్సరాలు అని చెప్పారు. పదవీ విరమణ వయస్సును 55 నుంచి 58 ఏండ్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ సందర్భంలో రాష్ట్రాల నిర్ణయం వాటికే విడిచిపెట్టారు. పదవీ విరమణ వయస్సు 55 ఏండ్లు పెంచజాలమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నది. వివిధ అంశాలను పరిశీలించిన పిదప ఈ నిర్ణయం జరిగింది. ఇదిలా ఉండగా హరిజన ఉద్యోగులకైనా పదవీ విరమణ వయస్సు 58 ఏండ్లకు పెంచవలసిందిగా హరిజనులనుంచి విజ్ఞప్తులు వచ్చాయని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు. అయితే ఇతరులనుంచికూడా విజ్ఞప్తులు వచ్చినందున, ప్రభుత్వం ఈ సమస్యను పరిశీలిస్తున్నదని, సాధ్యమైనంత త్వరలో నిర్ణయం తీసుకొంటుందని, మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనకు అనుకూలంగాను, ప్రతికూలంగాకూడా అనేక వాదనలు ఉన్నవని ఆయన వివరించారు.

శ్రీ ఎన్.డి. ప్రసాదరావు ప్రశ్నకు రెవిన్యూ మంత్రి బదులుచెబుతూ ఏజన్సీ ప్రాంతాలకే వర్తించే ప్రత్యేక స్కేళ్లు లేవన్నారు. మామూలు ప్రాంతాలలో పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు వర్తించే సవరించిన జీతం స్కేలు ఏజన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయులకు వర్తిస్తుందని, అవి అమలు జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. ఏకమొత్తాన 25 రూపాయలు పెంచాలని గిరిజన పంక్షేమ పదన్సు చేసిన సిఫార్సు పరిశీలనలో ఉన్నదని ఆయన తెల్పారు.

శ్రీ ఎన్. రామకృష్ణయ్య ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ 31—10—61వ తేదీన జారీచేసిన త్రివిధ లాభ పథకంలోని భీమా సౌకర్యం ఇంకా స్థిరీకరింపబడలేదని అన్నారు.

పటాన్చర్ అవార్డుకింద బదిలీ అయిన ప్రాథమిక, సెకండరీ ఉపాధ్యాయుల వేతనం ప్రభుత్వ విధానాన్ని సవరించిందని, అటువంటి సందర్భంలో ప్రాంతాలు లేకుండా వేతన నిర్ణయాన్ని ఆమోదించాలని, శ్రీ రామకృష్ణయ్యకు మంత్రి తెలియజేశారు.

—:o:—

4 వ ప్రణాళికలో దేశంలో వంటశాలలు

స్కూలు పిల్లలకు మధ్యాహ్నం భోజన పథకం

న్యూఢిల్లీ, జులై 31 : మధ్యాహ్నం భోజనం పథకం క్రింద స్కూలు విద్యార్థులకు చౌకగానూ, సంపూర్ణ ఆహారాన్ని అందించేందుకు ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ నాల్గవ ప్రణాళికలో దేశంలోని వివిధ ప్రాంతాలలో వంటశాలలను ఏర్పాటుచేయబోతోంది.

ప్రారంభంలో ప్రయోగాత్మకంగా 17 వంటశాలలను ప్రారంభిస్తారు. ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో నెలకొల్పనున్న నాలుగు కేంద్ర ప్రాంతీయ సంస్థలు, 13 ఆహార పరీక్షా టెక్నిక్ సంస్థలు పూర్తయిన వెంటనే ఈ ప్రయోగాత్మక వంటశాలలను ఏర్పాటుచేస్తారు. లక్నో, చండీఘర్, పాట్నా, కటక్, భోపాల్, హైదరాబాద్, బెంగుళూరు, నాగపూర్, అహ్మదాబాద్, జైపూర్, కాలమస్సేరి (కేరళ) జమ్ము—కాశ్మీర్—ఈ 13 ఆహార పరీక్షా టెక్నిక్‌లను నెలకొల్పుతారు. ఇవి తృతీయ ప్రణాళికాంతానికి పూర్తి కాగలవని అంచనా వేస్తున్నారు.

బోనసు ఆర్డినెన్సు : ఐ.ఎన్.టి.యు.సి. హర్షం

నాసిక్, జులై 31 :

ఇటీవల జారీ చేసిన బోనస్ ఆర్డినెన్సు స్థానే పార్లమెంటులో శాసనం ప్రవేశపెట్టినప్పుడు ఆర్డినెన్సులోగల లోపాలు సవరించబడగలవనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సాధారణ సంఘం ఒక తీర్మానం చేసింది.

ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సుకు పూర్వం తెలుపుతూనే, లూ ఆర్డినెన్సులోగల లోపాల వలన ఆశించిన ఫలితాలు సాధించబడటం దుర్లభమని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పేర్కొన్నది.

కాంగ్రెస్ అధికార పదవుల తీర్మానం

గుజరాత్ పి. సి. సి. కార్యదర్శి విమర్శ

అహమ్మదాబాద్, ఆగస్టు 1 : కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శి పదవులకు గడువు పొడిగింపజేసి అధికారంకాంగ్రెసు కార్యవర్గానికి భస్తూ బెంగుళూరులో ఎ.ఐ.సి.సి. లో చేసిన తీర్మానంలో "ప్రమాదకరమైన పరిణామాలు కలవు" అని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చిమన్‌భాయ్ పటేల్ నేడు గుజరాత్ యువజన గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు. అసలు ఈ తీర్మానం ఎ.ఐ.సి.సి.లో ఏకగ్రీవంగా ఆమోదించబడినట్టు కాదన్నారు.

దేశ ఆర్థిక స్థితి, కచ్ ఒప్పందంవంటి విషయాలు ఎ.ఐ.సి.సి.లో చర్చ జరగక పోవడం శోచనీయమన్నారు.

—:o:—

కోయంబత్తూరు, జులై 31 : కోయంబత్తూర్ పట్టణంలో బహిరంగ సభలు, వూరేగింపులు తదితర సమావేశాలు పోలీసు అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంట్ అనుమతిలేకుండా జరుపరాదని పోలీసులు ఉత్తర్వువెశారు.

తారాసింగ్-రాజాజీ చర్చలు: కామరాజ్ విమర్శ

వెల్లూరు, జులై 31 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ నేడిచ్చట బహిరంగ సభలో ప్రసంగిస్తూ తారాసింగ్ రాజాజీతో సమాలోచనలు కొనసాగించడాన్ని గురించి విమర్శించారు.

దేశంలో కొంతమంది వీరికలు తెచ్చి సమైక్యతను చెడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతూ శ్రీ కామరాజ ఇలా అన్నారు: "ఎప్పుడూ ఏదో చిక్కులు తెచ్చిపెట్టే నాయకుడు మాస్టర్ తారాసింగ్ మద్రాసుకు వచ్చి సమాలోచనలు కొనసాగించవలసిన అవసరము ఏమి వచ్చింది ? దేశ విచ్ఛిత్తిని కోరే కొందరు నాయకులు దక్షిణాదిని కలరని శ్రీ తారాసింగ్‌కు తెలుసు కనుకనే వచ్చారు. ఇలాంటి ప్రమాదాన్ని పుటకలోనే తుంచివేయకపోతే, దేశంలో శాంతికి భంగం కలుగుతుంది. హింసా ధోరణి పెరుగుతుంది.

ఈ సభలో శ్రీ కామరాజుకు జన్మదినోత్సవ కానుకగా 63,000 రూ.లు బహూకరించారు. ఇంతవరకు తమిళనాడులో కామరాజ జన్మదినోత్సవ కానుకగా 15 లక్షల రూపాయలు వసూలు జరిగింది. ఈ మొత్తాన్ని కాంగ్రెసు సంస్థను బలపరచడానికి వినియోగించగలనని శ్రీ కామరాజ ప్రకటించారు.

ప్రజాస్వామిక సోషలిజం అనేది తన జీవిత కాలంలోనే ప్రజలకు లభింపజేయడం తన ఆశయమనికూడా శ్రీ కామరాజ ఈ సభలో చెప్పారు. కాంగ్రెసుద్వారానే ఈ లక్ష్యాన్ని సిద్ధింపచేయడం సుసాధ్యమన్నారు.

—:o:—

ఏడుగురిని చంపిన మద గజం

కోయంబత్తూరు, జులై 31—ఇక్కడకు దగ్గరలోగల రిజర్వు అడవులో బోలంపట్టి రేంజిలో ఏడుగురిని చంపిన ఒక అడవి ఏనుగును వధించమని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇటీవలే ఈ ఏనుగు ఒక 14 సంవత్సరాల బాలుని తన కాళ్ళతో తొక్కి చంపిందని మద్రాసు ప్రభుత్వ ప్రతినిధి తెలియ చేశారు. ఈ సంఘటన జులై 16 వ తేదీన జరిగింది. మరొకసారి ఆ ఏనుగు మరొక వ్యక్తిని వెంటపడి తరిమి వధించింది.

త్వరలో చైనా తృతీయ అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, జులై 31 : చైనా త్వరలోనే తృతీయ అణ్వస్త్ర పాటవ పరీక్ష జరప మన్నదనే వార్తను ధ్రువ పరచడానికి తగిన సమాచారం తమకు లభించలేదని అమెరికా విదేశాంగ శాఖ నిన్న ఇక్కడ ప్రకటించింది.

అణ్వస్త్రోత్పత్తి కార్యక్రమాన్ని చైనా కొనసాగిస్తున్నదనే విషయం సుస్పష్టమనీ అందుకై వారు మరికొన్ని పాటవ పరీక్షలను జరపడం సంభవమని అధికార ప్రతినిధి అన్నారు.

"అయితే వారు మరో అణ్వస్త్ర పరీక్ష ఎప్పుడు జరుపుతారనే విషయం మాత్రం చెప్పలేను.

జెనీవా నిరాయుధీకరణ మహాసభకు హాజరవుతున్న ఉన్నతాధికారి ఒకరు చైనా మూడవ అణ్వస్త్ర పరీక్ష త్వరలో జరపనున్నదని చెప్పిన విషయం గురించి ప్రశ్నించగా ఈ అధికార ప్రతినిధి పై విధంగా అన్నారు.

1964 అక్టోబరు 16న తమ తొలి అణ్వస్త్రాన్ని, 1965 మే 15న రెండవదానిని చైనా పరీక్షించింది.

—:o:—

అణ్వస్త్రాల సేకరణకు బాన్ ప్రభుత్వం యత్నాలు

న్యూఢిల్లీ, జులై 30—అణ్వాయుధాలను చేజిక్కించుకోవడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వంచేస్తున్న యత్నాలను గురించి న్యూఢిల్లీలో వెకొస్లవేకియా రాయబార కార్యాలయం భారత ప్రభుత్వానికి ఒక పత్రాన్ని అందజేసింది.

అణ్వాయుధాలను సమకూర్చుకొనే హక్కు తమకు ఉన్నట్లు పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రివేస్తున్న ప్రకటనలను వారా పత్రంలో ఉదహరించారు. వాటో సమస్యా అణ్వస్త్ర బలగంద్వారా బాన్ ప్రభుత్వం అణ్వస్త్రాల సేకరణకు యత్నిస్తున్నట్లు వారు వివరించారు.

—:o:—

సైప్రస్‌లో ఉద్రిక్త పరిస్థితి

ఐక్యరాజ్యసమితి, జులై 31—సైప్రస్ ప్రభుత్వం ఎన్నికలను సంవత్సరంపాటు వాయిదా వేయాలని నిర్ణయించిన ఫలితంగా ఆ దేశంలో ఏర్పడిన విషమ పరిస్థితిని గురించి టర్కీ చేసిన ఫిర్యాదుపై చర్చించే నిమిత్తం నేడు మంగళవారంనాడు భద్రతా మండలి సమావేశం జరుగుతుంది.

సైప్రస్‌లోని గ్రీక్, టర్కిష్‌జాతుల ప్రజల మధ్య చెలరేగిన ఉద్రిక్తతకు దారితీసిన ప్రభుత్వ చర్యలను భద్రతా మండలికి నిన్న సమితి కార్యదర్శి ఉ థాంట్ నివేదించారు.

బీహారు సివిల్ ఇంజనీర్లు 1500 మంది రాజీనామా

—హెచ్చు వేతనాలు కోరుతూ

పాట్నా, జులై 31 :

బీహారు సివిల్ ఇంజనీర్లు 1500 మంది, తమ వేతనాలను తగిన విధంగా పెంచగలమని ప్రభుత్వం పదేపదే స్పష్టంగా చెప్తూ వచ్చిన వాగ్దానాలను చెల్లించనందుకు నిరసనగా తమ రాజీనామాలను చీఫ్ ఇంజనీర్లకు నేడు సమర్పించారు

బీహారులో మొత్తం 1700 మంది ఇంజనీర్లు ఉన్నారు. సెప్టెంబరు ఒకటవ నుంచి వారి రాజీనామాలు అమలులోకి రావలవు.

బీహార్ ఇంజనీరింగ్ సర్వీసుల అసోసియేషన్ ప్రతినిధి ఒకరు పి.టి.ఐ. వితో ఇరితో మాట్లాడుతూ, ఇది మూక ఉమ్మడి రాజీనామా కాదన్నారు. తమ సంఘ సభ్యులు విడివిడిగా, వ్యక్తిగతంగా రాజీనామా పత్రాలను సమర్పించారన్నారు. హెచ్చు వేతనాలు, ఉత్తమ సర్వీసు నిబంధనలు రాసంతవరకు రాజీనామాలను గురించి పునరాలోచన అనేది ఉండదన్నారు.

తమ రాజీనామాలు, జీతాలతో తమకు జరుగుచున్న అన్యాయాన్ని గురించి ఈ సంఘం అధ్యక్షులు కేంద్ర [illegible]మంత్రి మిస్టర్ కె.ఎల్. రావుకు ఒక తంతిని పంపారు.

వాక్ఫ్ బోర్డులో అవకతవకలు

ఆడిట్ నివేదికలో వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 1 : 1956 ఏప్రిల్ 1వ తేదీనుంచి 1962 మార్చి 31వ తేదీవరకుగల ఆంధ్రప్రదేశ్ వాక్ఫ్ బోర్డు జమా ఖర్చుల నివేదికలో బోర్డులోగల అనేక లోపాలు, అవకతవకలు బయటపడ్డాయి. ఆ నివేదికను రాష్ట్ర శాసనసభముందు ఉంచారు. అధిక మొత్తాల చెల్లించిన సందర్భంలో ఇందులో బయటపడినవి.

కెట్టర్ల నిర్వహణ, కార్యదర్శి నియామకంలోను అవకతవకలు, రసీదులు సమర్పించకపోవడము మొదలగునవి ఈ నివేదికలో బయటపడ్డాయి.

ఆడిట్ ముగిసేనాటికి 20 పద్దులపై అభ్యంతరాలు అపరిష్కృతంగా ఉన్నాయి. అవి 5088 రూపాయలు, 84 పైసలు మొత్తానికి సంబంధించినవి.

సగం ఖరీదుకంటె తగ్గింపు ధర
ఒక నెల మాత్రమే!
ప్రపంచ ఖ్యాతిగల పోర్టబుల్ రేడియో
WAS RS.72/- NOW RS.45
ప్రపంచములో పరిక్రమ్తగా పనిచెట్టబడినది అన్నిభాగములు జపానులో తయారైనవి. స్థానికంగా ప్రపంచములోని అన్నికేంద్రములనుండి సంగీతము, వార్తలు, నాటకములు మొదలైనవి చక్కగావినవచ్చు. ట్రాన్సిస్టర్‌తోపనిచేయును. చూచుటకుఅందము, చక్కగావినుటకుశ్రేష్ఠం గాతయారుచేయబడినది, జీవితాంతంవరకువూనీగా పనిచేయు డీలక్స్ స్పెషల్ రేడియో ధర రు 45/—పూర్తి సెట్టు. వి.పి.పి. చార్జీలు రు8/—అదనం. వేల సంఖ్యలో అమ్మబడినది.
ఈ సదవకాశాన్ని జారవిడువకండి.
త్వరపడండి, మీఆర్డరును నేడే పంపండి
JAPAN TRADING AGENCY
AP.MD) Kalyanpura, Delhi-6

వేతనదినానికి ఒక యోచన
ప్రతి నెలా
చిన్న మొత్తాల పొదుపులు
పెద్ద మొత్తాలుగా పెరుగగలవు!
చిన్న చిన్న నీటి చుక్కలే బలమయిన జలపాతాన్ని సృష్టిస్తున్నవి. ప్రతి నెలా జమచేసే కొద్ది రూపాయలే వేల రూపాయలుగా మారుచున్నవి.
ఇవ్వాళ మీ వేతనదినము. మీ వేతనం పెంచగానే అందులోంచి కొంత డబ్బుతీసి పోస్టాఫీసు పొదుపు బ్యాంకు అకౌంటులో జమచేయండి.
ఒక అకౌంట్ తెరవడానికి 2 రూపాయలు చాలు. పిల్లలూ, రేడియో గులకూడా తెరువవచ్చును. మంచి పద్ధతి. సులభమయిన ఉపసంహారణలు.
జ్ఞాపకముంచుకోండి. ఇప్పటి పెద్ద మొత్తాల పొదుపులు ఒకప్పటి చిన్న మొత్తాల పొదుపులే!
జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ
DA-65/197



మిమ్మలిని మీ కళ్లు మోసపుచ్చినా
పెద్ద పులి లాగ కనబడినది. అవు మాత్రమే— తనివంటుని కృప వలన! కాని మళ్లీ పారి అది తాయమారు అవ వచ్చును! ఏ విధముగా నైనా, మీకు ఎన్నెలా బహు ఉపయోగకరమైన బ్యాటరీ! జ్ఞాపకముంచుకోండి. ఎన్నెలా బ్యాటరీలు మీకు పొందినంతసేపు, చాలా కాలము వుంటాయి పెయిరుకు ఇచ్చి— [illegible]మ్ము. అంధకారమున పుంటు అపాయాలు నుంచి రక్షింపుము.
ఎన్నెలా
మాత్రమే ఎప్పటికీ మోసపుచ్చదు!
ESTRELA
FOUR GUIDE TO DARKNESS
ఎన్నెలా
బ్యాటరీస్
-చీకటిలో మీ చెలికాడు
SHOB-EB-13 TC